teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151


# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 81 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 13 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు



న్యూ ఢిల్లీ, జులై 12 (తీన్మార్ న్యూస్): మద్యం పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టును సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం విస్తృత ధర్మాసనానికి నివేదించింది. అయితే అదే మద్యం పాలసీ కేసులో అవినీతి నిరోధక చట్టం కింద సెంట్రల్

మిగతా 2 లో





## విచ్చలవిడి "ప్రైవేట్ హాస్పిటల్స్"

# దందాకు చెక్

### రూల్స్ ప్రకారం నడుస్తున్నాయో.. లేదా..?

### రాష్ట్ర వ్యాప్త తనిఖీకి 7జోనల్ టీమ్స్ ఏర్పాటు



- ఇప్పటికే జిల్లాల వారీగా తనిఖీలు ప్రారంభం
- హాస్పిటల్స్‌లో ఉన్న లోపాలపై ప్రభుత్వానికి రిపోర్ట్
- సూచనలు పట్టించుకోని హాస్పిటల్స్‌పై చర్యలు

తెలంగాణ బ్యూరో, జులై 12 (తీన్మార్ న్యూస్): విచ్చలవిడిగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ దందాకు అడ్డుకట్టే వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందుకోసం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010ను పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ హాస్పిటల్స్ రూల్స్ ప్రకారం నడుస్తున్నాయా.. లేదా అని పరిశీలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏడు జోనల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసింది. ఆయా జోన్లలోని

మిగతా 2 లో



## సర్టిఫికెట్లకై విద్యార్థుల పాట్లు

- చదువు పూర్తయినా.. చేతికందని సర్టిఫికెట్లు
- రీయింబర్స్మెంట్ రాక.. ఇబ్బందులు పెడుతున్న విద్యా సంస్థలు
- గత ప్రభుత్వంలోనే సుమారు రూ. 7వేల కోట్ల పెండింగ్
- ఆగమవుతున్న ఆర్థికంగా లేని లక్షలాది మంది విద్యార్థులు

తెలంగాణ బ్యూరో, జులై 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రయివేట్ కాలేజీల్లో ఎక్కువగా రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు వారి వారి సర్టిఫికెట్స్ జారీ చేయడంలో ముందస్తు చెల్లిపులకు ఇబ్బందులు పెడుతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఇద్దరు.. ముగ్గురి విద్యార్థుల సమస్యనే కాదు.. రాష్ట్రంలో

మిగతా 2 లో

## మొన్న ఫ్యాను... నిన్న పైకప్పు పెచ్చు

### బయటకెళ్తే "రోజూ" పాముల భయం

### పిర్యాదు చేస్తే పట్టించుకోరు..!

ధర్నా చేస్తే సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ బెదిరింపులు

మా ప్రాణాలకు భరోసా కరువంటూ "అర్ధరాత్రి" విద్యార్థుల నిరసన








ఇదే యూనివర్సిటీ హాస్టల్ లో గత నెలలో ఫ్యాన్ ఊడి పడి గాయం ఐన విద్యార్థిని

హన్మకొండ కేయు, జులై 12 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ విశ్వ విద్యాలయంలో శుక్రవారం అర్థ రాత్రి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. మా ప్రాణాలకు భరోసా కరువంటూ విద్యార్థులు అర్ధరాత్రి నిరసనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. నిన్న శుక్రవారం సాయంత్రం తర్వాత పోతను గర్ల్స్ హాస్టల్ రూం నెం 94 కు చెందిన విద్యార్థునులు రాత్రి భోజనానికై మెస్ కి వెళ్లి వచ్చాక రూంలోని ఫ్యాన్ ఆన్ చేసిన కొద్ది సేపటికి సీలింగ్ నుండి చిన్న చిన్న పెచ్చులు మీద పడగా వెంటనే గమనించిన

మిగతా 2 లో



### ప్రభుత్వ ఆదాయం పెరిగేలా

## చర్యలు చేపట్టాలి

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

తెలంగాణ ప్రభుత్వ ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో కొనసాగించడానికి ఆదాయ వనరులను పెంచుకోవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత నెలవారి లక్ష్యాలను నిర్ధేశించుకుని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని స్పష్టంవ చేశారు.

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం సమకూర్చే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

మిగతా 2 లో



## టైమ్ స్క్వేర్ తరహాలో.. టీ-స్క్వేర్ నిర్మాణం

### నిర్మాణం పూర్తయితే వెస్ట్ జోన్ కు కొత్త అందం

### ఐకానిక్‌లా కనిపించేలా ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): ఆమెరికాలోని న్యూయార్క్ లో ఉన్న టైమ్ స్క్వేర్ తరహాలో హైదరాబాద్ లోనూ టీ-స్క్వేర్ నిర్మాణం కాబోతోంది. టైమ్స్ స్క్వేర్ లాగా ఐకానిక్‌లా కనిపించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను

మిగతా 2 లో




## ఫెడెక్స్ కొరియర్ పేరుతో సైబర్ మోసాలు

### టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మరోసారి వెల్లడి

### ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): ఫెడెక్స్ కొరియర్ పేరుతో సైబర్ మోసాలు వీపరీతంగా పెరుగుతున్నాయని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. తాజాగా ఆర్టీసీ మహిళా ఉద్యోగికి ఫోన్ చేసి సైబర్ నేరగాళ్లు భయభ్రాంతులకు గురిచేశారని

మిగతా 2 లో

## ఇకపై "ఆర్టీసీ" బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్

### సెప్టెంబర్ నాటికి అన్ని జిల్లాల్లో అమలుకానున్న కొత్త విధానం



తెలంగాణ బ్యూరో, జులై 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు తీపి కబురు అందించింది. ఇకపై బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ విధానాన్ని అందుబాటులోకి తేనుంది. వచ్చే నెలలోపు హైదరాబాద్ సిటీ సర్వీసుల్లో, సెప్టెంబర్ నాటికి అన్ని జిల్లాల్లో డిజిటల్ పేమెంట్స్‌ను అమలు చేయనుంది. ఇందుకోసం

మిగతా 2 లో

## నైని బొగ్గు గనుల్లో తవ్వకాలకు సింగరేణి కంపెనీకి సహకరిస్తాం

- సమస్యల పరిష్కారానికి ఒడిషా సీఎం ఆదేశాలు
- ఒడిశా సీఎం మోహన్ మాఝీతో భట్టి భేటీ



## ఈ నెల 18 నుంచి ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు

- పరీక్షకు 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్
- అభ్యర్థులు ముందుగానే సెంటర్లకు రావాలని సూచనలు



.. వివరాలు 2లో

## డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియకు "ఆటోమేటిక్" డ్రైవింగ్ టెస్ట్

### డ్రైవింగ్ టెస్ట్‌లో ఐదు రకాల ట్రాక్‌ల ఏర్పాటు

- ప్రక్రియ అంతా కంప్యూటర్ లో నమోదు
- పొరపాట్లు చేస్తే కంప్యూటర్‌లో ఆటోమేటిక్ ఫెయిల్
- టెస్ట్ నిర్వహణకు ఆర్టీఏ అధికారులు సన్నాహాలు

.. వివరాలు 2లో

# కలెక్టర్లు, ఎస్పీల మీటింగ్ ఎజెండా ఫిక్స్

## ప్రజాపాలనకు ఫస్ట్ ప్రియార్టీ ధరణిపైనా చర్చ

## లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్

## విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం

## లిస్ట్ వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జులై 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఫిక్సయింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండింగ్, అమలు ప్రస్తుత పరిస్తితిపై చర్చించనున్నారు. దీంతో పాటు ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వస్తున్న అభ్యంతరాలు వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎపిడమిక్ సెల్ ల పనితీరు సర్కారు దవాఖానాల్లో వైద్య సేవల తీరు మందుల అందుబాటు తదితర అంశాలపై సీఎం చర్చిస్తారని తెలుస్తోంది. వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కారు ఆరోగ్య శ్రీ పథకం కింద గత ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 5లక్షల సాయాన్ని 10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. ఆరోగ్య శ్రీ సేవలపైనా సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పై ఎస్పీలతో సీఎం చర్చించనున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీయనున్నారు. ముఖ్యంగా డ్రగ్స్ కంట్రోల్ పై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రం నుంచి డ్రగ్స్ మహమ్మారిని తరిమేందుకు ఏం చేయాలనే అంశాన్ని ఎస్పీలతో చర్చించే అవకాశం ఉంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ స్టైల్ ను మార్చి లూటీ చేస్తున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం ఉంది. ఏది ఏమైనా బదిలీలు, పదోన్నతుల తర్వాత.. బడ్జెట్ సమావేశాలకు ముందస్తుగా జరుగుతున్న ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

# ఇకపై "ఆర్టీసీ" బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్

**మొదటి పేజీ తరువాయి**

10వేల ఐ-టిమ్ మెషీన్లను తమ సిబ్బందికి ఆర్టీసీ అందించనుంది. దీని ద్వారా ప్రయాణికులు ఫోన్ తో QR కోడ్ స్కాన్ చేసి డబ్బు చెల్లించి టికెట్ పొందవచ్చు. ఇప్పటికే కొన్ని రూట్లలో గరుడ, రాజధాని, సిటీ బస్సుల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసింది ఆర్టీసీ సంస్థ. చిల్లర సమస్య, లావాదేవీలలో పారదర్శకత ఉంచేందుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. డిజిటల్ ప్రెమెంట్స్ అమలు చేయడం వల్ల పేపర్, ప్రింటర్ వంటి వాటికీ అయ్యే ఖర్చులు కూడా కాస్త తగ్గుతుందని ఆర్టీసీ భావించింది. ఈ క్రమంలో ఈ నిర్ణయం తీసుకుంది.

**మహిళలకు ప్రత్యేక కార్డు**

తెలంగాణలో కొలువుదీరిన రేవంత్ సర్కార్ ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. కేవలం తెలంగాణ మహిళలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఆధార్ కార్డు ద్వారా జీరో టికెట్ ను మహిళలకు ఇస్తున్నారు. కాగా తాజాగా మహాలక్ష్మి పథకంపైన కూడా ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు స్మార్ట్ కార్డు ను ఇవ్వనుంది. ఆధార్ కార్డుతో ఈ కార్డును అనుసంధానం చేయనున్నట్లు సమాచారం.

# టైమ్ స్క్వేర్ తరహాలో.. టీ-స్క్వేర్ నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి**

ఆహ్వానిస్తోంది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ రాయదుర్గంలో నెలకొల్ప నున్నఈ ప్రాజెక్టు కోసం ఆర్కిటెక్చరల్, లావాదేవీల సలహా సేవల కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది. రాయదుర్గం, హైటెక్ సిటీ ప్రాంతాల్లో టీ-స్క్వేర్ నిర్మాణం కోసం టెండర్లు ఆహ్వానించింది. టీ స్క్వేర్ నిర్మాణం పూర్తయితే వెస్ట్ జోన్ కు కొత్త అందం రానుంది. ఇక్కడి కమ్యూనిటీకి సౌకర్యవంతమైన, ఆకర్షణీయ వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కట్టడం నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. నగరంలోని వెస్ట్ జోన్‌లో ఉన్న హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలు సైబరాబాద్‌గా ప్రసిద్ధి చెందాయి. ఇది 100 కంటే ఎక్కువ పెద్ద ఐటీ కంపెనీలు, గ్లోబల్ కంపెనీలకు నిలయంగా మారడంతో పాటు దాదాపు పది లక్షల మంది ఇక్కడ పనిచేస్తున్నారు. టీ-స్క్వేర్ ప్రాజెక్ట్‌ను శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు. ఆర్ఎఫ్‌పీ ప్రకారం, బిడ్‌ల దాఖలుకు ఆగస్టు 9 చివరి తేదీ. ఆర్కిటెక్ట్ కమ్ ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఎంపిక విధానం క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ అని పేర్కొంది. ఇక్కడ ఈవెంట్స్ నిర్వహించుకునేందుకు వీలుంటుంది. సమావేశాలకు స్థలాన్ని కూడా కేటాయిస్తారు. న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్ యూఎస్‌లో వాణిజ్య కూడలి, పర్యాటక ప్రదేశం, వినోద కేంద్రంగా ఉంది. వ్యాపారాలు ప్రకటనలు చేయడానికి వీలుగా అనేక డిజిటల్ బిల్‌బోర్డ్‌ల ద్వారా ఇది వెలిగిపోతుంది. రాయదుర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, ప్రతిపాదిత టీ-స్క్వేర్ హైదరాబాద్ టైమ్స్ స్క్వేర్‌గా పనిచేస్తుంది.

# ఫెడెక్స్ కొరియర్ పేరుతో సైబర్ మోసాలు

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. మలేషియాకు చెందిన ఒకరికి ఆమె కొరియర్‌ను బుక్ చేశారని, అందులో 1.40 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 16 ఫేక్ ఫాస్ పోర్టులు, 58 డెబిట్ కార్డులున్నాయంటూ న్యూఢిల్లీ ఎయిర్ పోర్ట్ కస్టమ్స్ అధికారినంటూ ఇటీవల కాల్ చేశారన్నారు. కొరియర్ లో నిషేధిత డ్రగ్స్ ఉన్నందున తనపై కేసు నమోదైందని బెదిరించాడన్నారు. మీరు విచారణకు ఢిల్లీకి తప్పకుండా రావాల్సిందేనని భయపెట్టాడని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా పోలీసులంటూ బెదిరించి స్కైప్ వీడియో కాల్ లో పాల్గొనేలా చేశారని, ఈ కేసు నుంచి బయటపడాలంటే, తాము అడిగినంత ఇవ్వాలని చెప్పారన్నారు. ఆధార్ కార్డుతో పాటు బ్యాంక్ ఖాతాల వివరాలు అడగడంతో ఆమెకు అనుమానం వచ్చిందన్నారు. మోసమని గుర్తించి వారితో గొడవకు దిగి స్కైప్ వీడియో కాల్ నుంచి బయటకు వచ్చారని, వెంటనే ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. ఇలా తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మందికి సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మోసాలు చేస్తున్నారని తెలిపారు. అనుమానస్పదంగా అనిపించే ఫోన్ కాల్స్‌కు మీరు స్పందించొద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ షేర్ చేయొద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసాల్లో చిక్కుకున్నామని ఏమాత్రం అనుమానం వచ్చిన వెంటనే 1930కి కాల్ చేయాలని, ఫెడెక్స్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండని సూచించారు.

# నైని బొగ్గు గనుల్లో తవ్వకాలకు సింగరేణి కంపెనీకి సహకరిస్తాం

తెలంగాణ బ్యూరో, జులై 12 (తీన్మార్ న్యూస్): ఒడిశాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సింగరేణి కంపెనీకి పూర్తిగా సహకరిస్తామని ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ తెలిపారు. శుక్రవారం సీఎం మోహన్ మాఝీతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భువనేశ్వర్‌లో భేటీ అయ్యారు. సింగరేణికి కేటాయించిన నైని కోల్ బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆయన కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టనున్న నైని బొగ్గు బ్లాక్ తవ్వకాలకు కావలసిన అనుమతులకు సహకరించాల్సిందిగా భట్టి కోరడంతో సీఎం మోహన్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంలో వెంటనే చర్యలు చేపట్టాలంటూ అధికారులకు సీఎం మోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా సింగరేణికి నైని బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను భట్టి వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారన్నారు. గతంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి అందించిన వినతి పత్రాలను సీఎంకు అందజేశారు. బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని సీఎం మోహన్ హామీ ఇచ్చారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని ఉన్నత అధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు. నైని బొగ్గు బ్లాక్ అనుమతులు సాధిస్తే సింగరేణికి మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

# ఈ నెల 18 నుంచి ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్ సైట్‌లో పెట్టారు. గతంలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గురువారం రాత్రి స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ https://schooledu.telangana.gov.in/ISMS లో హాల్ టికెట్లను అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.. అభ్యర్థులు తమ పేమెంట్ రిఫరెన్స్ ఐడీ లేదా ఆధార్ నంబర్ వివరాల ఆధారంగా హాల్ టికెట్లు తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, ఈనెల 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు సబ్జెక్టులు, మీడియం వారిగా డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. 11,062 టీచర్ పోస్టుల భర్తీకి 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఫస్ట్ షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ సెకండ్ షిఫ్ట్ లో ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. అయితే, అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటున్న నేపథ్యంలో నిర్ణీత సమయానికి కనీసం గంటన్నర ముందే పరీక్షా హాల్ లోకి అనుమతించనున్నారు. నిర్ణీత సమయానికి 15 నిమిషాల ముందే గేట్లు మూసివేస్తామని, అభ్యర్థులు ముందుగానే సెంటర్లకు రావాలని అధికారులు సూచించారు.

# విచ్చలవిడి "ప్రైవేట్ హాస్పిటల్స్" దందాకు చెక్







**మొదటి పేజీ తరువాయి**

హాస్పిటల్స్ సంఖ్యను బట్టి ఒక్కో టీమ్‌లో నలుగురు నుంచి ఎనిమిది మంది ఆఫీసర్లను నియమించింది. ప్రతి టీమ్‌కు జాయింట్ డైరెక్టర్, అడిషనల్ డైరెక్టర్ స్థాయి ఆఫీసర్లు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు. వీరు తమ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసి అక్కడ గుర్తించిన లోపాలపై పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్‌కు రిపోర్ట్ అందజేస్తారు. ఆ రిపోర్ట్ ప్రకారం సదరు హాస్పిటల్స్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత ఆఫీసర్ తెలిపారు.

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్**

రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాలు సహా రూరల్ ఏరియాల్లోనూ ప్రైవేట్ హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేరిట బోర్డులు ఏర్పాటు చేసి అడ్డగోలు దోపిడీ దందాకు తెరలేపుతున్నారు. చాలా హాస్పిటల్స్‌లో కనీస సౌలత్‌లతో పాటు క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బంది కూడా కనిపించడం లేదు. కొన్ని హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ లేకుండానే నడుస్తుండగా, మరికొన్నింటి రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా రెన్యూవల్ చేసుకోకుండానే హాస్పిటల్స్ నడుపుతున్నారు. చాలా హాస్పిటళ్లు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రూల్స్‌కు విరుద్ధంగా నడుస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో ప్రైవేట్ హాస్పిటల్స్ దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ ఉన్నతాధికారులతో పలుమార్లు రివ్యూలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

**మొదట సూచనలు, ఆ తర్వాత చర్యలు**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జోనల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు ఇప్పటికే జిల్లాల్లోని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు మొదలు పెట్టాయి. అల్లోపతి, యోగ, నేచురోపతి, ఆయుర్వేద, హోమియోపతి, సిద్ధ, యునానితో పాటు అన్ని రకాల హాస్పిటల్స్‌ను ఈ టీమ్స్ తనిఖీ చేయనున్నాయి. హాస్పిటల్స్‌కు రిజిస్ట్రేషన్ ఉందా.. గడువు ముగిసినట్లయితే రెన్యూవల్ చేయించారా.. లేదా.. మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ రూల్స్ ప్రకారమే నడుస్తున్నాయా.. క్వాలిఫైడ్ డాక్టర్లు, స్టాఫ్ ఉన్నారా.. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ల్యాబ్, ఎక్స్‌రే, స్కానింగ్ సెంటర్లు, మెడికల్ షాప్‌లు రూల్స్ ప్రకారమే ఉన్నాయా.. బయో మెడికల్ వేస్టేజ్ ప్లాంట్ ఉందా.. హాస్పిటల్‌లో అందించే సర్వీస్‌లు, వాటి టారిఫ్ రేట్లు డిస్ ప్లే చేస్తున్నారా.. లేదా.. వంటి అంశాలను పరిశీలించనున్నారు. ఫస్ట్ ఫేజ్ తనిఖీల్లో గుర్తించిన లోపాలను సవరించుకోవాలని మేనేజ్‌మెంట్లకు సూచనలు ఇస్తారు. ఈ అంశాలపై పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్‌కు రిపోర్ట్ అందజేస్తారు. కొన్ని రోజుల తర్వాత సెకండ్ ఫేజ్ తనిఖీలు నిర్వహించి లోపాలను సవరించుకోని హాస్పిటల్స్‌పై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోనున్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16 వేల హాస్పిటల్స్**


ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల హాస్పిటల్స్ కలిపి సుమారు 16 వేలు ఉన్నాయి. జోన్ 1 పరిధిలోని కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 494, జోన్ 2లోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో 1,272, జోన్ 3లోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో 1,198 హాస్పిటల్స్ ఉన్నాయి. అలాగే జోన్ 4 పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో 1,912, జోన్ 5లోని సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో1,401, జోన్ 6లోని మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో 8,502 హాస్పిటల్స్ ఉండగా, జోన్ 7 పరిధిలోని జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో 1,108 హాస్పిటల్స్ ఉన్నాయి.



# మొన్న ఫ్యాను.. నిన్న పై కప్పు పెచ్చు

**మొదటి పేజీ తరువాయి**

ఆ రూంలోని విద్యార్థునులు అప్రమత్తంమై ఒక మూలకు జరగగా.. కొద్ది క్షణాల్లోనే పైకప్పు నుండి పెద్దగా బిళ్ళలుగా రాలడం జరిగిందని రూంలోని విద్యార్థినులు తెలిపారు. ఈ సందర్భంలో ఒక్కసారిగా ఆ పెద్ద పైకప్పు పెచ్చు బిళ్లు మా మీద పడి ఉంటే మా పరిస్థితి ఏంటని విద్యార్థినులు, విద్యార్థి సంఘాలు యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. అంతే కాక ఇదే హాస్టల్ లో రూమ్ నం.19లో గత నెలలో ఫ్యాను ఊడిపడి ఓ విద్యార్థిని తలకు తీవ్ర గాయమైంది.. ఈ ఘటన జరిగిన నెలలోపే కావడం, ఈ లోపే మరో ప్రమాదం ఏర్పడడం ఆ రెండు ప్రాణాపాయ పరిస్థితులు ఆ హాస్టల్ లోని విద్యార్థినులను తీవ్ర భయందోళనలకు గురించేస్తున్నట్లు, మా ప్రాణాలకు బాధ్యులెవరంటూ ఆవేదన వెలుబుచ్చారు. అంతేకాక ఈ హాస్టల్ ముందు ప్రతీ రోజు ఒక్క పాము ఐనా కనిపిస్తది, కొద్ది రోజుల క్రితం వేరే చోట ఒకరి కాలుకు ఒక పాము చుట్టుకుంది.. మాలో ఎవరినైనా కాటేస్తే..? ఆ పరిస్థితి తలుచుకుంటేనే భయంగా ఉందంటూ విద్యార్థినులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎన్నో కలలతోని చదువుకోడానికి వచ్చాము..





చావడానికి కాదు అంటూ దుఃఖానికి లోనైయ్యారు విద్యార్థునులు. యూనివర్సిటీ అధికారులకు పిర్యాదు చేస్తే వస్తారు.. చూస్తారు.. చేస్తాం అంటారు ఇక అంతే పట్టించుకోరంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా సందర్భాల్లో పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ధర్నా చేస్తే మాత్రం సర్టిఫికెట్స్ ఇవ్వం అంటూ అధికారులు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాత్రి ఈ ఘటన పరిశీలనకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి హాస్టల్ లోపలికి వెళ్లగా బయటే ఉన్న విద్యార్థునులు అధికారుల నిర్లక్షానికి నిరసనగా ప్రధాన ద్వారం కొద్ది సేపు మూసివేయడం జరిగింది. ఆ తర్వాత మల్లారెడ్డిని ద్వారం నుండి బయటకు రాకుండా అడ్డుకుంటూ న్యాయం చేయాలనీ, తక్షణమే మరమ్మత్తులు, తగిన చర్యలు చేపట్టాలని, ఇలాంటి ప్రానాంతక ఘటనలు జరగకుండా చూడాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వద్దకు పోలుసులు చేరుకొని ఆందోళనను అదుపు చేసే యత్నం చేశారు. యూనివర్సిటీ అధికారులపై నమ్మకం లేదంటూ, వారికి మా ప్రాణాలంటే లెక్క లేదంటూ, ప్రమాద ఘటన జరిగితే వచ్చి చూసిపోవుడే.. చేసేదేమి ఉండడంటూ తెలుపుతూ ఇంచార్జి విసి తక్షణమే తగు చర్యలు తీసుకోని మాకూ రక్షణ, భరోసా కల్పించాలని నిరసన వ్యక్తం చేస్తూ కోరారు.

# సర్టిఫికెట్లకై విద్యార్థుల పాట్లు

**మొదటి పేజీ తరువాయి**

డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో చదువులు పూర్తయిన లక్షలాది మంది స్టూడెంట్స్కు ఇలాంటి సమస్యే ఎదురవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడేండ్ల నుంచి సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో, పేద విద్యార్థుల చదువులు పూర్తయినా సర్టిఫికెట్లు తీసుకోలేని పరిస్థితి నెలకొన్నది. అటు ప్రైవేట్ కాలేజీలతోపాటు సర్కారు కాలేజీల్లోనూ ఇదే దుస్థితి ఏర్పడింది. దీంతో చాలామంది విద్యార్థుల హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఇబ్బందులు తప్పడం లేదు. కొందరు విద్యార్థులకు జాబ్స్ మిస్ అవుతున్నాయి. అత్యవసరం అయిన వాళ్లు అనివార్యంగా అప్పులు చేసి, డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుపోతున్నారు. సర్కారు రిలీజ్ చేసినా తర్వాత, రీఫండ్ చేస్తామని మేనేజ్ మెంట్లు, వర్సిటీ అధికారులు చెప్తున్నారు. అయితే, విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపొద్దని ఏఐసీటీఈ, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ తో పాటు తాజాగా హైకోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. అయినా, ఈ ఆదేశాలు సంపూర్ణంగా అమలు చేయడం లేదు.

**సుమారు రూ.7 వేల కోట్ల బకాయిలు**

రాష్ట్రంలో 2 వేల వరకూ డిగ్రీ, పీజీ, ఇతర ప్రొఫెషనల్ కాలేజీలుండగా, వాటిలో ఏటా ఐదు లక్షల మంది స్టూడెంట్స్ చేరుతున్నారు. వీరిలో పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తోంది. దానికోసం ఏటా సుమారు రూ.2,500 కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల వరకూ అవసరం. అయితే, 2021-22 నుంచి గత బీఆర్ఎస్ సర్కారు ఫీజు రీయింబర్స్ మెంట్ రిలీజ్ చేయలేదు. దీంతో వేల కోట్లు పెండింగ్‌లో పడిపోయాయి. 2021-22 విద్యాసంవత్సరంలో కొంత అమౌంట్ రిలీజ్ చేసింది. కానీ, 2022-23, 2023-24లో ఒక్క పైసా ఇవ్వలేదని మేనేజ్‌మెంట్లు చెప్తున్నాయి. ప్రస్తుతం సుమారు రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని పేర్కొంటున్నారు. సకాలంలో ఫీజు బకాయిలు రిలీజ్ కాకపోవడంతో చదువులు పూర్తయిన విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్టిఫికెట్ల కోసం కాలేజీల మేనేజ్ మెంట్ ను కలిస్తే, ఫీజు మొత్తం కట్టి తీసుకుపోవాలని సూచిస్తున్నారు.

**టోకెన్లు ఇచ్చినా డబ్బులు రావట్లే**

రాష్ట్రంలోని కాలేజీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రిలీజ్ చేసే ముందు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ బడ్జెట్ రిలీజ్ ఆర్డర్లు (టోకెన్లు) రిలీజ్ చేస్తుంటుంది. ప్రస్తుతం కాలేజీలకు గత 11 నెలల నుంచి ఇప్పటి వరకూ రూ.1,100 కోట్ల బకాయిలు ఉన్నాయి. గతంలో టోకెన్ రిలీజ్ చేసిన వారంలోపే డబ్బులు రిలీజ్ అయ్యేవి. కానీ, ఇప్పుడు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో కాలేజీల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బడ్జెట్ రిలీజ్ ఆర్డర్లు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పాత సర్కారు లెక్క బకాయిలు పెట్టొద్దని స్టూడెంట్లు, మేనేజ్‌మెంట్లు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# ప్రభుత్వ ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి**

పాల్గొన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్దేశించుకున్న వార్షిక లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి నెలా టార్గెట్ పెట్టుకుని రాబడి సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను (మంత్లీ టార్గెట్) తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇకనుంచి ప్రతి నెలా పరిస్థితులను సమీక్షిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రధానంగా జీఎస్టీ విషయంలో వాణిజ్య పన్నుల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గడం గురించి ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. మద్యం విక్రయాలు జరిగినా ఆ మేరకు ఆదాయం పెరగకపోవడం వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాను కఠినంగా అడ్డుకట్ట వేయాలని చెప్పారు. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని తిరిగి పన్ను వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా? అనేది అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

**మొదటి పేజీ తరువాయి**

బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) అరెస్టు చేసినందున కేజ్రీవాల్ తీహార్ జైలులోనే ఉంటారు. ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిని ఈడీ మార్చి 21న అరెస్టు చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఆయనను మే 10వ తేదీన సుప్రీంకోర్టు విడుదల చేసింది. అపెక్స్ కోర్టు అతనికి ఎలాంటి ఉపశమనం నిరాకరించడంతో జూన్ 2వ తేదీన అతను తిరిగి జైలుకు వచ్చాడు. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ ఆప్ నేత తొలుత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఏప్రిల్ 9వ తేదీన అతని పిటిషన్‌ను కొట్టివేసింది. తరువాత అతను సుప్రీం కోర్టును ఆశ్రయించాడు, ఏప్రిల్ 15 న అతని పిటిషన్పై నోటీసు జారీ చేసింది.

# డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియకు "ఆటోమేటిక్" డ్రైవింగ్ టెస్ట్

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ కోసం ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్‌కు ఆర్టీఏ అధికారులు నిర్ణయించారు. ప్రస్తుత విధానం కంటే ప్రామాణికమైన డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని భావిస్తున్నారు. ఇందుకోసం ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించేందుకు ఆర్టీఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇకపై టెస్ట్ డ్రైవింగ్ కు వచ్చేవారు వేరేదారిలో లైసెన్స్ పొందే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. డ్రైవింగ్‌లో శిక్షణ పొంది, నైపుణ్యంతో పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికే లైసెన్స్ జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ఇక కొత్తగా అమలు చేయబోయే ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్‌లో ఐదు రకాల ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నారు. వాటిలో హెచ్ అనే ట్రాక్‌లో ఆర్టీఏ ప్రమాణాలను పేర్కొన్న విధంగా వాహనాన్ని రివర్స్ చేయాలి. ఎస్ అనే ట్రాక్‌లో ఒక మూల నుంచి మరో మూలకు వెహికల్‌ను టర్న్ చేయాలి. కే అనే ట్రాక్‌లో బాగా మలుపులు, ఎత్తుపల్లాలు, ఎత్తయిన ప్రదేశాలు, చిన్న లోయలు వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. వాటిలో వాహనాన్ని నడపాలి. చివరగా బండిని పార్కింగ్ చేసి చూపించాల్సి ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం టూ వీలర్స్ హెల్మెట్, ఫోర్ వీలర్స్ సీటు బెల్ట్ పెట్టుకోవాలి. ఈ ప్రక్రియ అంతా కంప్యూటర్ లో నమోదు చేస్తారు. లైసెన్స్ కోసం వచ్చిన వారు ట్రాక్ పై వాహనాన్ని నడిపేటప్పుడు ఎలాంటి పొరపాట్లు చేసినా కంప్యూటర్‌లో నమోదవుతుంది. దీంతో టెస్ట్‌లో ఫెయిల్ అయినట్టు చూపిస్తుంది. టెస్ట్ లో ఫెయిల్ అయితే మరో నెల రోజుల పాటు ట్రైనింగ్ తీసుకుని రమ్మంటారు. పూర్తిగా కంప్యూటరీకరణ వల్ల ఇక్కడ అధికారులను, సిబ్బందిని మేనేజ్ చేసేందుకు అవకాశం ఉండదని అధికారులు తెలిపారు. అంతేకాదు బ్రోకర్లకు కూడా అవకాశం ఉండదని చెప్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆయుధమా... దరిద్రమా....

సరిగ్గా ఉపయోగిస్తే సోషల్ మీడియాను మించిన ఆయుధం లేదు. కానీ తప్పుగా ఉపయోగిస్తే దానంత దరిద్రమూ ఇంకొకటి లేదు. నిజానికి ప్రస్తుతం సోషల్ మీడియా ఎంత దారుణంగా ఉంటుందో రోజూ చూస్తూనే ఉన్నాం. నచ్చని వాళ్లపై ద్వేషాన్ని స్ప్రెడ్ చేయడం, నెగెటివిటీ పెంచడం. లేడీస్‌పై ఇష్టమొచ్చినట్లుగా పోస్టులు చేయడం, సెలబ్రెటీలను బూతులు తిట్టడం. ఇలా సోషల్ మీడియాలో జరిగే అకృత్యాలకి అడ్డు అదుపే లేకుండా పోయింది. కనీసం చిన్న పిల్లలు అనే ఇంగితం కూడా లేకుండా వారిపై కూడా సోషల్ మీడియాలో డబుల్ మీనింగ్ ట్రోల్స్, మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు కొంతమంది దరిద్రులు.ఎవరు ఎటు పోతే ఏంటి.. అతనికి వ్యూస్ కావాలి. అతని పర్వర్షన్ హైలైట్ కావాలి. అందుకు ఏమైనా చేస్తారు.. ఎంతకైనా తెగిస్తారు. సభ్య సమాజంతో పని లేదు.. తమ మైండ్‌లో ఉన్న చెత్తనంతా సోషల్‌మీడియాలోకి డంప్ చేస్తారు. పగలబడి నవ్వుకుంటారు. అందుకు తండ్రీకూతుళ్ల పవిత్ర బంధాన్ని కూడా వాడుకుంటారు. సోషల్ మీడియా ఎంత వికృతంగా తయారైందో.. ఇన్‌ఫ్లూయెన్సర్ల ముసుగులో ఎలాంటి నరరూప రాక్షసులు ఉన్నారో మరోసారి తెరపైకి వచ్చింది.ప్రణీత్ హనుమంతు వీడియో చాటింగ్. అందులో అతని తూతుంబర్ బ్యాచ్ చేసిన కామెంట్స్. వీళ్ల వల్గర్ కామెంట్స్ ఎంత దిగజారాయో. వాళ్ల సంభాషణ చూసినవాళ్ల మైండ్ ఎలా మారిపోతుంది. ఇప్పుడు సోషల్ మీడియా మైనర్ల చేతిలోకి కూడా వచ్చేసింది. వాళ్లపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో స్పెషల్ గా చెప్పాల్సిన పనిలేదు. ఈ వీడియోలో తండ్రీకూతుళ్ల గురించి అసభ్యంగా మాట్లాడిన ప్రణీత్ హనుమంతు బ్యాచ్.. తమ పిల్లల విషయంలోను అలాగే బిహేవ్ చేస్తారా? ఇలాగే.. వికృతానందం పొందుతారా ? చిన్నపిల్లలపై వీళ్ల పైశాచిక కామెంట్స్ పై సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది. యాక్టర్ సాయి ధరమ్ తేజ్ ట్వీట్ తో మొత్తం ఇండస్ట్రీ దీనిపై డిబేట్ చేసింది. దీంతో సీఎం రేవంత్ దీనిపై సీరియస్ అయ్యారు.. వెంటనే నిందితులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అమెరికా పారిపోతుండగా ప్రణీత్‌ను బెంగుళూరులో అరెస్ట్ చేశారు హైదరాబాద్ పోలీసులు. త్వరలోనే అతడ్ని హైదరాబాద్ తీసుకువస్తారని సమాచారం. ఇప్పటికే ప్రణీత్‌పై పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. చాలా కాలంగా కామెడీ పేరుతో డబుల్ మీనింగ్ డైలాగులు, బూతులతో యూట్యూబ్ సహా సోషల్ మీడియాలో ప్రణీత్ వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. నలుగురు ఐదుగురు ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో ఒక టాపిక్ మీద చర్చ పెడుతూ అసభ్యకరమైన కామెంట్లు చేస్తున్నాడు. ఇలానే తాజాగా ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతూ ప్రణీత్ రెచ్చిపోయాడు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మొదటిగా హీరో సాయి ధరమ్ తేజ్ దీనిపై ఇండైరెక్ట్‌గా స్పందించారు. సోషల్ మీడియాలో మృగాలు ఎక్కువైపోయాయి.. తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లల ఫొటోలు, వీడియోలు ఇందులో పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి అంటూ సాయి తేజ్ ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మనోజ్, విశ్వక్ సేన్, అడివి శేష్, కార్తికేయ, సుధీర్ బాబు సహా పలువురు ప్రణీత్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు. సెలబ్రెటీలు వరుసగా పోస్టులు పెట్టడంతో ప్రభుత్వాలు కూడా వెంటనే స్పందించాయి. సదరు యూట్యూబర్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రణీత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే తాను చేసింది తప్పేనని.. అనుకోకుండా అలా వీడియో చేశానంటూ ప్రణీత్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. దయచేసి తన తల్లిదండ్రులను ఇందులోకి లాగొద్దంటూ రిక్వెస్ట్ చేశాడు. ఈ మేరకు క్షమాపణలు చెబుతూ కూడా ఓ వీడియోను పోస్ట్ చేశాడు. కానీ నువ్వు చేసింది చిన్న తప్పు కాదు పెద్ద క్రైమ్ అంటూ నెటిజన్లు ప్రణీత్ వెంటపడి మొత్తానికి అరెస్ట్ చేయించే వరకూ సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే చేశారు.మరి అరెస్ట్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందా..? కానే కాదు.. ఎందుకంటే దొరికింది ఒక్కరే. ఇలాంటి బ్యాచ్ కుప్పలు తెప్పలుగా ఉన్నారు. వీరు చేసే అరాచకాలకు అనేక మంది ఇన్ఫ్లుయెన్స్ అవుతున్నారు. ఈ పరాకాష్టకు తోడు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు. చిన్న పిల్లల్ని బయటకు పంపించాలంటే వణికిపోతున్నారు పేరెంట్స్. అయినా చిన్న పిల్లలపై వర్గర్ లాంగ్వేజ్ ఏంటీ బుద్ధి లేకపోతే సరి.చిన్న పిల్లలపైనే కాదు.. సోషల్ మీడియాలో ఏది పెట్టిన ఇప్పుడు వైరలే అవుతోంది. పెరుగుతున్న టెక్నాలజీతో ప్రపంచంలో ఎక్కడేం జరిగినా క్షణాల్లో తెలుస్తోంది. దీనికి తోడు టాపిక్ ఏదైనా.. మన ఓపినియన్‌ను ఎంచక్కా చెప్పుకునే ఫ్రీడమ్ ఉంది. ట్రెండ్‌కు తగ్గట్టు మారడం.. సోషల్ మీడియాను ఉపయోగించుకోవడం పెద్ద తప్పేమీ కాదు. కానీ ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనో.. ఏం అన్నా తమనేం చేయలేరన్న ధీమా వచ్చేస్తుందో అప్పుడు అన్నీ అదుపు తప్పుతాయి. కామెంట్లు కంట్రోల్ తప్పుతాయి. లేటెస్ట్ గా జరిగింది కూడా అదే.ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు ఇంతలా దిగజారి మాట్లాడుతున్నారు? వాట్సాప్ , ట్విట్టర్ , ఫేస్బుక్ , యూట్యూబ్ ఇలా ప్లాట్‌ఫామ్ ఏదైనా సరే. అన్నింటినీ నెగిటివ్ కోణంలోనే చూస్తున్నారు. ఏదైనా పోస్టు పెడితే దానికి బాధ్యతాయుతంగా కామెంట్ చేసేవారు ఎంతమంది? అయితే బూతుపురాణం.. లేదంటే క్యారెక్టర్ అసోసియేషన్. అదీ కాకపోతే అంతకుమించిన అలిగేషన్స్ చేయడం. అంతేకాని ఆ పోస్టు దేని గురించి.. ? అది నిజమేనా? కాదా? అని ఫ్యాక్ట్ చేసుకునేది లేదు. చేతిలో ఫోన్ ఉంది కదా అని.. రెచ్చిపోవడం మాత్రమే జరుగుతోంది.పచ్చి బూతులతో నిండిపోతున్న పోస్టులను చూస్తే అసలు వారు చదువుకున్న వారేనా అన్న డౌట్ రాక మానదు. ఎందుకంటే సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారంటేనే కాస్తో కూస్తో చదువుకున్నవారై ఉంటారు. మరి వారికి ఆ చదువు నేర్పిన సంస్కారం ఇదేనా ? ఎదురుగా లేరు కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నొచ్చుకునే మనసులు ఉంటాయి. మొన్నటికి మొన్న ఓ తల్లి పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించిందని ట్రోల్ చేశారు. ఆ ట్రోల్స్ భరించలేక ఆ తల్లి చనిపోయింది. అంతకు ముందు గీతాంజలి అనే మహిళ. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది ట్రోల్స్ కి బలవుతున్న వారే.

# మార్కెట్ భూమికి టోకెన్ పేమెంట్ త్వరపడండి

- అక్రమంగా150 ఎకరాలలో రియల్ వెంచర్
- కోట్లు విలువ చేసే మార్కెట్ భూములు మాయం
- దర్జాగా భూమి కబ్జా తెర వెనుక దాగున్నది ఎవరు..?
- అక్రమార్కుల కబ్జా కోరల్లో మదనాపురం మార్కెట్ భూములు
- 150 ఎకరాల్లో పాగా వేసిన అక్రమార్కులు
- ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జానే - వివాదాలుంటే సెటిల్మెంట్
- మార్కెట్ భూములను మింగేస్తున్నారు....కాపాడండి
- వ్యవసాయ మార్కెట్ భూములకు రక్షణ కరువు
- రియల్ లేఅవుట్‌లు మాయతో మోసపోతున్న ప్రజలు
- సర్వేలో హద్దులు హెచ్చరిక బోర్డుల్నే పీకేసి కబ్జాలు
- జిల్లా అధికారులు స్పందించి మార్కెట్ భూములను కాపాడాలి




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 12(తీన్మార్ న్యూస్): పేదవాడికి సెంటు భూమి ఇవ్వాలంటే సవాలక్ష ప్రశ్నలు అడిగి కాళ్లరిగేలా ప్రభుత్వ అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. ఈ మధ్యకాలంలో మండలనికో భూ బకాసురుడు తయారయ్యారు. చిన్నపిల్లలు చాక్లెట్లు చప్పరించేసినట్లు ఖాళీ జాగాల్లి మాయం చేసి మింగేస్తున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోకి ఆసియాలోనే రెండో పెద్ద మార్కెట్‌గా తెలంగాణకు మంచి పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ ఖతర్నాక్ పేరు రావడంతో బ్రిటిష్ కాలంలో వ్యవసాయ మార్కెట్ కు సెకండ్ బొంబాయి గా పేరు 1953 సంవత్సరంలో వనపర్తికి చెందిన రాజు రాజరామేశ్వరరావు 353 ఎకరాలను వనపర్తి రోడ్ మదనాపురం వ్యవసాయ మార్కెట్ కు డొనేషన్ గిఫ్టుగా ఇచ్చారు. అలాంటి మార్కెట్ కోట్లు విలువైన భూములను మార్కెట్ అధికార యంత్రాంగం కాపాడలేక పోతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ అధికారులు మద్దతు ఉండడంతో భూకబ్జాదారులు విలువైన భూములను ఆక్రమించి, బెదిరించి, వివాదాలు సృష్టించి సెటిల్ మెంట్ల ద్వారా భూములను లాక్కుంటున్నారని మండలం ప్రజలు ఆరోపణలు. అధికారులు మార్కెట్ భూములు కబ్జా అయిన విషయం తెలిసిన కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోకుండా ఏదో ఒకటి చెప్పి దాటా వేస్తున్నారని అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అన్ని తెలిసిన ఉన్నత అధికారులు స్పందించడం లేదంటే ఆంతర్యం ఏంటో అని ప్రజలుచర్చించుకుంటున్నారు. అవి కోట్ల రూపాయల విలువ చేసే మార్కెట్ భూములు ఈ భూములపై భూ కబ్జాదారుల కన్ను పడింది. సర్వే నెంబర్లలో తమకు భూమి ఉన్నట్టు రికార్డుల్లో చూపుతూ, వాస్తవంలో మాత్రం తప్పుదోవ పట్టించి




భూముల్లో పాగా వేస్తున్నారు. కోట్ల విలువ చేసే భూములను అప్పనంగా హాంఫట్ చేసేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో మార్కెట్ అధికారులు సర్వేలో మిగులు భూముల కబ్జా వెల్లడి కాగా, హద్దులు పాతి వాటిపైన మార్కెట్ భూములు అని అందరికీ కనిపించేలా హెచ్చరిక బోర్డులను రాశారు. మార్కెట్ హెచ్చరిక బోర్డుల్నే పీకేసి నచ్చిన భూమిని చెరబడుతున్నారు. మార్కెట్ అధికారులు ఏమీ చేయలేక చేతులు కట్టేసుకుంది. కబ్జా చేసే వారంతా అధికారులు రాజకీయ నాయకుల అండదండలు ఉన్న బడ పెట్టుబడుదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులే కావడంతో అధికారుల సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ సూచిక బోర్డులను తొలగిస్తూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్న భూబకాసురులు పై జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఖాళీ స్థలాలను ఆక్రమించి అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. నేరుగా రిజిస్టరు చేయకుండా అగ్రిమెంట్ల ద్వారానే అమ్మకాలు చేస్తున్నారని మండలం ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మార్కెట్ భూములకు టోకన్ అడ్వాన్స ఇచ్చి అగ్రిమెంటు చేసుకున్నట్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ కథనంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లోలోపల కప్పి పుచ్చుకుంటారా వేచి చూడాల్సిందేనని గ్రామ ప్రజల నుంచి వినిపిస్తున్న మాటలు ఇప్పటికైనా జిల్లా మార్కెట్ ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ భూమిని కబ్జా నుంచి విముక్తి చేసి ప్రజావసరాలకు వినియోగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.




# ఐదవ తరగతి విద్యార్థులకు ఐఏఎస్ శిక్షణ

- సంవత్సరానికి రెండున్నర లక్షలు కడితే కలెక్టర్ నే చేస్తామంటూ బురిడీ మాటలు
- పసి పిల్లలపై అదనపు చదువు బారం మోపుతున్న - సైకాలజిస్ట్ బేస్ లక్ష్మణ్

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 12(తీన్మార్ న్యూస్): ఐదో తరగతి తో పాటు ఆ పై చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లకు ఐఏఎస్ శిక్షణ ఆరంభమైంది అంటు గుట్టు చప్పుడు కాకుండా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మీరు ఎక్కడ ఏ పాఠశాలల ఏ కళాశాలలో చదివించిన సరే అక్కడ అటెండెన్స్ వేయించండి. ఇక్కడ అక్కడ ఫీజులు కట్టండి మీ బిడ్డలను ఇప్పటినుంచే కలెక్టర్ అయ్యేలా ప్రిపేర్ చేస్తాం మీకు ఇలాంటి చింత లేదు పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో విద్యాబోధన ఉంటుంది. అంటూ జిల్లా కేంద్రంలోని బేస్ స్పోకెన్ ఇంగ్లీష్ సంస్థ అధినేత లక్ష్మణ్ ఆధ్వర్యంలో గుట్టుచప్పుడు కాకుండా ఐఏఎస్ తరగతుల అంటూ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలిసిన మీడియా బేస్ అకాడమీ సందర్శించింది. ఈ విషయంపై యాజమాన్యం అయిన లక్ష్మన్ను సంప్రదించగా అలాంటిది ఏమీ లేదని విద్యార్థులు చూసేందుకు అనుమతి లేదని ఇక్కడ విద్యార్థులను తల్లిదండ్రులు వారి బిడ్డలను అక్షరాలు రాయడానికి నేర్పించడానికి ఇక్కడ ఉంచారని, కళాశాలకు పాఠశాలకు వెళ్ళని పిల్లలను తల్లిదండ్రులు తమ వద్ద విద్యాబుద్ధులు నేర్పియ్యడానికి పెట్టారని చెబుతుండడం కోసమెరుపు. పాఠశాలల పనివేళలో ప్రత్యేక తరగతులు ఏంటని మీడియా ప్రశ్నించగా దాటవేసి కార్యక్రమం చేస్తూ బుకాయిస్తున్నారు. నిబంధనలు ఎవరికోసం ఎందుకోసం అనేది అధికారులు తేల్చి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థి ఎటువైపు ఉన్నత స్థాయికి వెళ్ళేది ఇప్పుడే ఎలా నిర్ణయిస్తారు. పలుకోనాల్లో విద్యావేత్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి కోచింగ్ సెంటర్లపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థను గాడిలో నడిపించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు మేధావులు కోరుతున్నారు. సైకాలజిస్ట్ గా చెప్పుకుంటున్న లక్ష్మణ్ విద్యార్థుల పై మానసిక ఒత్తిడి కి గురి చేస్తూ ఐఏఎస్ శిక్షణ ఇవ్వడం ఏమిటి అని పలువురు విమర్శిస్తున్నారు.






### ఈ విషయంపై డిఓ ను వివరణ కోరగా

విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాల పంపించాలని విద్యార్థుల నిర్బంధించి విద్యా బోధన చేయడం నేరమని తెలిపారు. ఎంఈఓ ను పంపించి ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది



### - ఎంఈఓ ఛత్రు నాయక్

గరిడేపల్లి, జూలై 12(తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఉపాధ్యాయుడు ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకురావడానికి కృషి చేయాలని ఎంఈఓ ఛత్రు నాయక్ అన్నారు. శుక్రవారం సాయంత్రం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రవీందర్ రెడ్డి, రాజమహేందర్, జానకి రాములు, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్టు



వనపర్తి ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రానికి రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించేందుకు శుక్రవారం మంత్రివర్గ ఉప సంఘం జిల్లా కేంద్రానికి రమ్మన్నారు. దీంతో వనపర్తి పోలీసులు ఏబీవీపీ నాయకులను ముందస్తు ముందస్తు అరెస్టు చేశారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తే ఊరుకునేది లేదన్నారు. కేల్ కన్వీనర్ కేదార్నాథ్, నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఉమేశులను అరెస్టు చేశారు.

# త్వరలో పూర్వ వీఆర్వోల సమస్య పరిష్కారం చేస్తాం

### - తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పెబ్బేరు, జులై 12(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో రైతు భరోసా పథకం పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఉన్నత సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వనపర్తి జిల్లా పూర్వ విఆర్ఓలు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సర్క్యులేట్ లో ఉంది త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పరమేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, కిషన్ రావు, స్వాతి, శ్రీశైలం, గోపాల్ రావు, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటాం

- వ్యవసాయానికే తొలి ప్రాధాన్యం
- ఎంత అవకాశం ఉంటే అన్ని నిధుల కేటాయిస్తాం
- రైతుల మేలు కోసమే అభిప్రాయసేకరణ
- రాజకీయ పార్టీల నుంచి కూడా వినతులు తీసుకుంటాం
- అసెంబ్లీలో చర్చించి,రైతు భరోసాకు విధివిధానాలు రూపొందిస్తాం
- వనపర్తి రైతు భరోసా సమావేశంలో మంత్రి తుమ్మల




పెబ్బేరు, జూలై 12(తీన్మార్ న్యూస్): చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వనపర్తి కలెక్టరేట్‌లో రైతు భరోసా విధివిధానాలపై రైతుల నుంచి అభిప్రాయసేకరణకు రైతు భరోసా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత అవకాశం ఉంటే అంత ఎక్కువ నిధులు వ్యవసాయ రంగానికి కేటాయిస్తామన్నారు. రైతు భరోసా పథకం పేద, సన్నకారు రైతులకు ఆదుకునే విధంగా విధివిధానాలు రూపొందించాలని, ఎక్కడో నాలుగు గోడల మధ్య ఉండి రూపకల్పన చేయకుండా ప్రజాక్షేత్రంలో రైతులు అభిప్రాయాలు సేకరిస్తున్నామని అన్నారు. రైతులు అందరూ నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు.

### అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చ

రైతుల అభిప్రాయాలు తీసుకున్న త్వరాత, రాజకీయ నాయకుల అభిప్రాయాలు తీసుకుంటామన తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు.

### రెచ్చగొట్టే మాటలు తిప్పికొట్టాలి

రైతులను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు.రైతు భరోసాపై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, లోక్‌సభ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ గురుకుల మోడల్ ఆకస్మిక స్కూల్ తనిఖీ

- చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



గరిడేపల్లి, జూలై 12(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణ మోడల్ స్కూల్ గడ్డిపల్లి పాఠశాలను శుక్రవారం రోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అట్టి మోడల్ పాఠశాలలోని పరిసరాలను తెలంగాణ గురుకుల మోడల్ స్కూలు పరిసరాలను అక్కడి పరిస్థితులను విద్యార్థుల యొక్క బోధనను ఉపాధ్యాయుల యొక్క విద్య బోధనను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం గురించి ఉదయం విద్యార్థిని విద్యార్థులకు అందించే స్నాక్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఎంతో ఇష్టంతో చదివి తమ కలలను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి గురుకుల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, స్థానిక ఎంఈఓ శత్రు నాయక్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి ని సన్మానించిన మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్



నేరేడుచర్ల, జూలై 12(తీన్మార్ న్యూస్): పెంచికల్ దిన్నె గ్రామంలో హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసినటు వంటి సీనియర్ సివిల్ జడ్జి జెట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లను మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ పరమైన సలహాలు, సూచలను రైతుల భూముల గురించి మరియు వాల్టా చట్టాల గురించి గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి సమస్యల ను కోర్ట్ పరిది లోకి రాకుండా మన సమస్యలని మనమే పరిష్కరించుకోవచ్చు. అని తెలియ జేసే కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా న్యాయ విజ్ఞాన సదస్సుల ను నిర్వహించడం చాలా శుభ పరిణామం అని కొనియాడారు. వారి యొక్క విలువైన సమయాన్ని ప్రజల కు అందించడం అనేది చాలా గొప్ప మనసును చాటుకోవడమే అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మా తరం యూత్ సభ్యులు కొప్పు రామకృష్ణ, మిడిశిన మెట్, సతీష్, క్రాంతి, నికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు,న్యాయవాది సుంకర క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ సుంకర ప్రదీప్తి, జక్కుల వీరయ్య, నగేష్, రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలన రివ్యూ మీటింగ్లో పాల్గొన్న ఎక్సైజ్ అధికారులు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశరెడ్డి ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం

గుడుంబా కేసులలో ఇద్దరు తాసిల్దార్ ముందు బైండోవర్







పరకాల, జులై 12 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే పరకాల రేవూరి ప్రకాశరెడ్డి గుడుంబా నిర్మూలన గురించి నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో అసిస్టెంట్ కమీషనర్ ఎక్సయిస్ నాగేందర్ రావు, ఏఈఎస్ మురళీధర్, టాస్క్ ఫోర్స్ సీఐ, పరకాల స్టేషన్ ఎస్ఐలు, సిబ్బందితో కల్సి అటెండ్ అయ్యారు. మధ్యాహ్నం గుడుంబా కేసులలో ఉన్న ఇద్దరినీ గీసుకొండ తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. సాయంత్రం నాగారం గ్రామ శివారులో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్నచిట్యాల మండలానికి చెందిన అజ్మీరా సుమన్, అజ్మీరా రజిత అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి (20)లీటర్ల గుడుంబా ఒక బైకు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో డి. సులోచన ఎస్ఐ, లక్ష్మణ చారి హెడ్ కానిస్టేబుల్, సమ్మయ్య కాన్స్టేబుల్, విజయ్ కుమార్ కాన్స్టేబుల్, దిలీప్, కాన్స్టేబుల్ లు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం పై ప్రజాభిప్రాయ సేకరణ

- కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్
- పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్): అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం కు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు. అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు. సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు ఎరువులు యంత్రాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట నుండి వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల నుండి కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్లు విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు నాయకులు తదితరులు హాజరయ్యారు.

# కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





టేక్మాల్, జూలై 12(తీన్నార్ న్యూస్): కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా, టేక్మాల్ రైతువేదికలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ చెక్కులను సకాలంలో బ్యాంకులో వేసి ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అతి త్వరలోనే రైతు రుణమాఫీ చేస్తుందని నిమ్మ రమేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, ఎంపీడీవో రియాజోద్దీన్, తహశీల్దార్ కృష్ణ, ఆర్ఐ సాయి శ్రీకాంత్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, నాయకులు పాపయ్య, సంగమేశ్వర్ గౌడ్, భాస్కర్, మహేష్ రెడ్డి, నరేందర్, జాదవ్ సంతోష్ నాయక్, సాయి శేషు గౌడ్, అడివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, చికెన్ గునియాపై సమావేశం

### ముందస్తు ఆరోగ్య ప్రణాళికపై కలెక్టర్ ఫోకస్



ములుగు, జులై 12 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మెడికల్ అండ్ హెల్త్ సీజన్ మలేరియా. డెంగ్యూ, చికెన్ గునియా మీద సమావేశం, ముందస్తు ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ మండలాలలో డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వ్యాధి సోకిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మరియు డ్రగ్స్ నిలువ మీద రివ్యూ నిర్వహించారు అంతేకాకుండా ఇంటింటా సర్వే నిర్వహించి ఇంట్లో నీళ్లు నిలువ లేకుండా కొబ్బరి చిప్పలలో నీటిని నిల్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్ హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు మరియు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ అప్పయ్య డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ మండలాల మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# మేకల దొంగలకు జరిమాన విధించిన కోర్టు



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా ముసిపట్ల గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం (25), షాకపురం నవీన్ (25) లు మోత్కూరు మండలం బుజిలాపురం, పాటిమట్ల గ్రామాల్లో మేకపోతులను దొంగతనం చేసి 2022లో అరెస్టయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసారు. దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను పోలీసులు రామన్నపేట కోర్టులో ప్రవేశపెట్టగా, సాక్షాలు పరిశీలన అనంతరం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, కేసు విచారణ చేసి, పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాల ఆధారంగా ఐపిసీ సెక్షన్ 380 ప్రకారం దోషులు ఇద్దరికీ 12 వేల రూపాయలు జరిమానా (ఒక్కొక్కరికి 6 వేల రూపాయల చొప్పున) విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం



- టిజెయు మండల అధ్యక్షులు సురారపు నరేష్

గుండాల, జూలై 12(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సూదగాని హరికృష్ణ గౌడ్, టీజేయు మండల ఉపాధ్యక్షులు చిలుకూరి మోహన్, కార్యవర్గ సభ్యులు పొన్నగాని యాదగిరి గౌడ్, తదితర జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



రాజాపేట, జూలై 12(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వరిమడ్ల సత్తయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష, సున్నం బట్టి రాజు, పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, కోయ బాలరాజు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





రామన్నపేట, జూలై 12(తీన్మార్ న్యూస్): మండలంలోని నిర్నెంల గ్రామానికి చెందిన ఓట్టల నరసింహ ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా కోమటిరెడ్డి అభిమాని కళ్లెం ధర్మ లీల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానవత్వం చాటుకుని ధర్మాలీల ద్వారా 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఎంతోమందికి సహాయం చేసిన ఘనుడు ఉద్యమ నేత తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన ఉద్యమ వీరుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో కష్ట కాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బ్రతికించిన నేత అని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నరసింహ మాట్లాడుతూ తాను బ్రతికున్నంత వరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి కిష్టయ్య, బెల్లం నరసింహ, నోముల స్వామి, నోముల అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎస్ఐ ని సన్మానించిన సీఐ



రాజపేట, జూలై 12(తీన్మార్ న్యూస్): రాజపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వర్తించిన, సుధాకర్ రెడ్డి బదిలీ కావడంతో శుక్రవారం యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, ఏఎస్ఐలు మైసయ్య, ప్రకాష్, యాదయ్య, రాజు నాయక్, సద్దాం, దేవేందర్, లక్ష్మీనారాయణ, ప్రేమ్ కుమార్, ప్రదీప్, మారుతి, శ్రీను, శ్రీనివాస్, అశోక్, మౌనిక, ఇతర పోలీసు బృందం, పాల్గొన్నారు.

# విద్యా విధానంలో సాంకేతిక పద్ధతులు

**– గుణాత్మక విద్యను అందించడానికి అందరూ కృషి చేయాలి**

**– ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**








భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్): విద్యా విధానంలో సాంకేతిక పద్ధతుల ద్వారా గుణాత్మకమైన విద్యను అందించడానికి అందరం కృషి చేయాలని శాసనస మండలి సభ్యులు అలుగుబెల్లి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బీబీనగర్ మండలం గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో జి సి ఎన్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాల్టీ ల్యాబ్ ను ఆయన జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్చువల్ రియాలిటీ ల్యాబ్ ను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగిన విషయమని, క్లాస్ రూమ్ టెక్నాలజీలో ఇది విప్లవత్మకమైన మార్పుకు నాంది పలికిందని అన్నారు. టెక్నాలజీ బోధన ద్వారా విద్యార్థులు ఆనందంతో బాగా అర్థం చేసుకుంటారని,



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇవి ఉపయోగపడతాయని, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడంలో అందరం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వర్చువల్ రియాల్టీ ల్యాబ్ బోధన పిల్లలకు సరికొత్త అనుభవం అని, సైన్సులోని వివిధ రకాల కాన్సెప్ట్స్ అర్థమవుతాయని, ఉపాధ్యాయులందరూ ఇలాంటి ఇన్నోవేటివ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులలో సైన్స్ విజ్ఞానాన్ని సులువుగా అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ గూడూరు మహేంద్ర మాట్లాడుతూ... వర్చువల్ రియాలిటీ ల్యాబ్ త్వరలో మొబైల్ వ్యానుల ద్వారా మండలానికి ఒకటి త్వరలో ప్రారంభిస్తామని, తద్వారా అన్ని పాఠశాలలో విద్యార్థులకు ఈ సౌకర్యం అందుతుందని, ఐదు సంవత్సరాలలో రాష్ట్ర మొత్తం ఏర్పాటు చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు రిమాండ్

**– దొంగతనం చేసిన వస్తువులు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



రామన్నపేట, జూలై 12(తీన్మార్ న్యూస్): లవణం ఇందిరా భర్త పాండు అనే మహిళ ఈ నెల 7వ తేదీ ఆదివారం నాడు హైదరాబాద్ లో తన కూతురు ఇంటి దగ్గర నుండి చిట్యాల వరకు ఆర్టీసి బస్సు లో ప్రయాణం చేసి, అక్కడి నుండి రామన్నపేట వరకు ఆటో లో వస్తుండగా ఆటోలో ఇద్దరు ఆడవాళ్ళు తన చేతి సంచిలో ఒక బాక్స్ లో పెట్టుకున్న కాళ్ళ పట్టీలు మరియు చేవికమ్మలు దొంగిలించి తనకి తెలియకుండానే రామన్నపేట శివారులో ఆటో దిగిపోయినట్లు రామన్నపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం నాడు ఉదయం 11:00గంటల సమయంలో రామన్నపేట శివారులో కొమ్మాయిగూడెం వెళ్ళే దారిలో రైల్వే బ్రిడ్జి కింద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అటువైపుగా వస్తున్న ఆటో ను అపి తనిఖీ చేయగా ఆటోలో ఇద్దరు వ్యక్తులు కర్నూలు జిల్లా, దోనే మండలం, చిగురుమనుపేట గ్రామానికి చెందిన కావటి గంగరాజు తండ్రి శంకరయ్య, వయస్సు 30 సంవత్సరాలు, కులం ఎరుకల, మరియు కావటి తులసి భర్త రాంబాబు, వయస్సు 39 సంవత్సరాలు, విరి దగ్గర కాళ్ళ పట్టీలు, చేవి కమ్మలను గుర్తించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న వస్తువులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపినట్లు రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం..

**జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

కరీంనగర్: ప్రారంభించే వ్యాపారంపై సమగ్ర అవగాహనను కలిగి ఉండాలి వ్యాపారం ఎక్కువకాలం కొనసాగేలా సమిష్టిగా సహకారంతో సాగాలి స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ లో జిల్లాలో మహిళా సంఘాలు సక్సెస్ సాధించాయి. మహిళాశక్తి కార్యక్రమంలో కొరకు వివిధ పథకాలను గురించి అధికారుల అవగాహన గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ఇందిరా మహిళా శక్తి ఉపయోగపడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇందిరా మహిళా శక్తి పై డి ఆర్ డి ఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఇండస్ట్రీ అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళలను అద్భుత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు. మీ ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించిన మార్కెటింగ్ మరియు వ్యాపారం గురించిన సంపూర్ణ అవగాహనను పెంపొందించుకొవాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు మెప్మా , డిఆర్డిఓ, మహిళల సంఘాలు స్టిచ్చింగ్ చేసి అందించడంతో కార్యక్రమం విజయవంతం అయిందని పేర్కోన్నారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా సివిల్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టగా 85శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 15శాతం పనులు త్వరగా పూర్తిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఎదోఒక మైక్రో ఎంటర్ ప్రైజెస్ ను సద్వినియోగం చేసుకుంటున్నారని, 7800 మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్ ల ద్వారా సహాకారం అందిస్తూ. పియంఈజివైయం ద్వారా సబ్సిడి కూడా ఇప్పించడం జరుగుతుందని పేర్కోన్నారు. మహిళా సంఘాలన్ని ఒకే చోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం వంటివి కాకుండా అక్కడి మార్కెట్ పరిస్థితులకు అనుగునంగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని అన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడం మాత్రమే కాదు, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహాయ సహకారాలతో ఎలాంటి అపోహలకు తావు లేకుండా జరగాలని అప్పుడే అద్భుతమైన విజయాలను చవిచూడగలమన్నారు. కొన్ని చోట్ల స్వయం సహాయ సంఘాల ద్వారా జరిగే వ్యాపారాలు అనుకున్న విజయాలను సాధించినప్పటికి కొంత కాలం నడిపించామా, ఆ తరువాత వ్యాపారం పూర్తిగా మూసివేశామ అన్న చందంగా ఉండకుండదని, పటిష్టమైన క్యాలిటిని డిమాండుకు తగ్గ సప్లైని అందిస్తూ వినియోగదారుల ప్రాధాన్యతను చూరగొని వ్యాపారాలను వృద్ధి చేసుకొవాలని తెలిపారు. అదే విధంగా వ్యాపారం కొరకు తీసుకునే ఋణాలను కూడా సకాలంలో చెల్లించాలని అన్నారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయో వివరించారు. మహిళా సంఘాలు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కొటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముందుగా వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంబించాలనుకున్న, దానికన్న ముందే మన సామర్థ్యం, వీక్ నెస్, సహాకారం, నిజాయితి ఈ విషయాలను గురించి సంపూర్ణ, స్పష్టమైన అవగాహనను కలిగి ఉన్నట్లయితే వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకొగలమని తెలిపారు. అదే విధంగా వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించే వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా సంఘాలన్ని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్డియం ఆంజనేయులు, జియం ఇండస్ట్రీస్ నవీన్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి తదితరులు పాల్గోన్నారు.

# రాజ్ తరుణ్ పై కేసు నమోదు

హైదరాబాద్: టాలీవుడ్ యంగ్ హీరో రాజ్ తరుణ్ కేసులో కీలక మలుపు తిరిగింది. రాజ్ తరుణ్, అతడి ప్రియురాలు లావణ్యల పరస్పర ఆరోపణలతో ఈ కేసులో రోజుకో ట్విస్ట్ నెలకొంది. ఈ క్రమంలో తాజాగా ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.లావణ్య బుధవారం మరోసారి పోలీసులను కలిసి కీలక ఆధారాలు సమర్పించింది. వాటి ఆధారంగా నార్సింగ్ పోలీసుల తాజాగా రాజ్ తరుణ్పై కేసు నమోదు చేశారు. ఐపీసీ 493 పాటు మరి కొన్ని సెక్షన్ల కింద అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఇటీవల లావణ్య రాజ్ తరుప్పై తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో మోజులో పడి తనని వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నాడని, పదకొండేళ్లు తనతో రిలేషన్లో ఉండి మరో అమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడంటూ లావణ్య గతవారం నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ విషయమై స్పందించిన రాజ్ తరుణ్ తిరిగి లావణ్యపై సంచలన ఆరోపణలు చేశాడు. ఆమెకు మస్తాన్ సాయి అనే వ్యక్తితో ఎఫైర్ ఉందని, అతడితో సహజీవనం చేస్తుందంటూ ఆరోపించాడు. దీంతో ఈ కేసు రోజులో మలుపు తిరిగింది. రాజ్ తరుణ్ ఆరోపణల నేపథ్యంలో నార్సింగ్ పోలీసులు తిరిగి ఆమెకు నోటీసులు ఇస్తూ సరైనా ఆధారాలు ఇవ్వాలంటూ ఆదేశించారు. ఈ నేపథ్యంలో హీరోయిన్ మాల్వీ మల్హోత్రా సైతం లావణ్యపై జూబ్లిహిల్స్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఏ సంబంధం లేని తనని ఈ కేసులోకి లాగారంటూ లావణ్యపై పరువు నష్టం దావా కూడా వేసింది. ఇక ఇంతకాలం సైలెంట్గా ఉన్న లావణ్య నేడు నార్సింగ్ పోలీసులు మరోసారి కలిసింది. తాజాగా తన ఫిర్యాదులకు సంబంధించిన ఆధారాలను పోలీసులకు అందించింది. అందులో రాజ్ తరుణ్ తనకి సంబంధించిన 170 ఫొటోలను, పలు టెక్నికల్ ఆధారాలను పోలీసులకు సమర్పించడంతో పోలీసులు రాజ్ తరుణ్పై కేసు నమోదు చేశారు. అంతేకాదు ఇందులో రాజ్ తరుణ్కు తనకు పదేళ్ల క్రితమే పెళ్లయినట్టు కీలక ఆధారాలు ఉన్నట్టు తెలుస్తోంది. అప్పటి నుంచి తామిద్దరం కలిసే ఉంటున్నామని, లావణ్య అలియాస్ అన్విక అనే పేరుతో ఇద్దరు కలిసి విదేశాలకు కూడా వెళ్లినట్టు ఆమె పోలీసులకు వెల్లడించింది. అంతేకాదు తాను గర్భవతి కూడా అయ్యానని, తనకు అబార్షన్ చేయించాడని లావణ్య ఆధారాలతో సహా పోలీసులకు అందించింది. ఇద్దరం హ్యాపీగా కలిసి ఉంటున్న క్రమంలో తమ మధ్యలోకి హీరోయిన్ మాల్వీ మల్హోత్రా వచ్చిందని, రాజ్ తరుణ్ తనతో కొంతకాలం రిలేషన్లో ఉంటున్నాడని ఆరోపించింది. అంతేకాదు మాల్వీ కోసం రాజ్ తరుచూ ముంబై కూడా వెళ్లోస్తుంటాడని, ఇప్పుడు మాల్వీతో కలిసి విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ క్రమంలో తనను రెచ్చగొట్టి ఉద్దేశపూర్వకంగానే వాయిస్ రికార్డు చేశారని ఆమె లావణ్య తన తాజా ఫిర్యాదులో పేర్కొంది.

# ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన విద్యార్థులు



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడుకోలు మరియు బదిలీలలో భాగంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్దులు ఘనంగా స్వాగతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శేషాచారి, సుదర్శన్ రెడ్డి, ఎస్తర్ రాణి విజయ, సైదుల్ రెడ్డి, సేవాసాదు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపించిన భార్య

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. హత్యవెనుక దాగిఉన్న విస్తుపోయే నిజాలు పోలీసు విచారణలో ఒక్కొక్కటిగా ఆలస్యంగా బయటికొచ్చాయి. డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహ్మాన్ తెలిపిన వివరాల ప్రకారం..కొత్తగూడెం పట్టణం గౌతంపూర్ కాలనీకి చెందిన అరికె రమేశ్ ఆటోడ్రైవర్గా పని చేస్తున్నాడు. అదే ఏరియాలో నివాసం ఉంటోన్న సాహు ఈశ్వర్కుమార్ (38) భార్య ఎండీ రెహనాతో కొన్నాళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్నాళ్ల క్రితం రెహనా భర్త ఈశ్వర్ కుమార్కు తెలిసి.. భార్యను నిలదీశాడు. ఈ విషయమై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. మరోవైపు రమేష్ను కూడా ఆ ఏరియా నుంచి తరిమేయాలనుకున్న ఈశ్వర్ అతని గురించి ఆరా తీశాడు. అ క్రమంలో రమేష్ సింగరేణి క్వార్టర్లో అక్రమంగా నివసిస్తున్నట్లు తెలుసుకుని, అతన్ని అక్కడ్నుంచి వంపించేయాలని నిశ్చయించుకున్నాడు. కొందరు స్థానికులతో కలిసి సింగరేణి అధికారులకు రమేష్పై ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన అధికారులు రమేశ్ కుటుంబాన్ని క్వార్టర్స్ నుంచి ఖాళీ చేయించారు.మరోవైపు భర్త ఈశ్వర్ కుమార్ వేధింపులు తాళలేక రెహనా తన ప్రియుడు రమేశ్కు చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఎలాగైనా ఈశ్వర్ అడ్డు తొలగించుకోవాలని నిశ్చయించుకున్నారు. అతడితో కలిసి భర్త హత్యకు పథకం పన్నింది. ఈ క్రమంలో జులై 6న ఈశ్వర్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అతనిపై రమేశ్, అతడి బంధువు బట్టు చందు కత్తులతో దాడిచేశారు. ఇదే సమయంలో ఎవరూ తమ ఇంటివైపు రాకుండా రెహనా ఇంటిబయట కాపలా కాసింది.

గతంలో ఇల్లు ఖాళీ చేయించాడనే కక్షతోనే రమేష్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులను నమ్మించింది. కత్తిపోట్లకు గురైన ఈశ్వర్ను వెంటనే ఖమ్మంలోని ఓ ఆసుపత్రిరి తరలించగా.. అతడు అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు. దీనిపై టూటౌన్ సీఐ రమేశ్కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా హతుడి భార్యపై అనుమానం వచ్చి ఆమెను విచారించగా మొత్తం కుట్ర బయటపడింది. రెహనాతోపాటు రమేష్, అతడి బంధువును పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రమేష్కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# హైదరాబాద్ లో భారీగా ఫ్లూ కేసులు

హైదరాబాద్, హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా వైరల్ ఫ్లూ కేసులు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. గత వారం రోజులుగా రోజుకు సగటున 600 నుంచి 800 వైరల్ ఫ్లూ మరియు సీజనల్ కేసులు హైదరాబాద్ లో నమోదవుతున్నాయి. ఎక్కువ శాతం జ్వరం,జలుబు మరియు దగ్గు సమస్యలతో బాధపడుతున్న పేషంట్లు ఆస్పత్రుల బాట పడుతున్నారు. అయితే సాధారణ జ్వరం,జలుబును చూసి కూడా ప్రజలు సీజనల్ ఫ్లూ, ఇన్ఫ్లుఎంజా, లేదా ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ కేసులా అని ప్రజలు భయపడుతూ ఆస్పత్రులకు వస్తున్నారు. ఇదిలా ఉంటే తెలియని వైరల్ ఇన్ఫెక్షన్ వల్లనే ప్రజలు జ్వరం, జలుబు, తలనొప్పి మరియు దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు.కాగా ఈ వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన వారు సకాలంలో వైద్యులను సంప్రదించకపోతే తీవ్రమైన న్యుమోనియా సహా శ్వాశకోశ సమస్యకు దారితీస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఇండియన్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డేటా ప్రకారం.....గతేడాది కూడా హైదరాబాద్ నగరంలో ఇదే తరహాలో ఇన్ఫ్లుఎంజా ( ఊ1ఔ1), ( ఊ3ఔ2) కేసులు నమోదు అయ్యాయి. యశోదా ఆస్పత్రికి చెందిన జనరల్ ఫిజిషన్ డాక్టర్ సోమనాథ్ కుమార్ మాట్లాడుతూ.......రోజు చూస్తున్న కేసుల్లో ఎక్కువ శాతం నీటి ద్వారా వచ్చే వ్యాధులే ఉన్నాయని ఆయన చెప్పారు. వాటితో పాటు చికెన్ పాక్స్, డిప్తేరియా, మీజిల్స్, వంటి కేసులు అధికంగా వస్తున్నాయన్నారు. కాగా కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధులు ఎగువ, దిగువ శ్వాస నాళాలపై ప్రభావం చూపుతాయని వెల్లడించారు. అరుదైన సందర్భాల్లో ఈ వ్యాధులు ఊపిరితిత్తులను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఇమునాలజిస్ట్ డాక్టర్ గీత దేవి మాట్లాడుతూ.....గత పది రోజులుగా ఎక్కువ శాతం ఇన్ఫెక్షన్ కేసులను మనం చూస్తున్నాం. కరోనా తరువాత ప్రజల్లో ఇమ్యూనొలాజికల్ మార్పుల తరువాత ఇప్పుడు సాధారణ ఫ్లూ కూడా




ఇప్పుడు శ్వాస ఇన్ఫెక్షనలుగా మారుతుంది. ఈ పెరుగుదల న్యుమోనియా వ్యాధికి దారి తీస్తుందని ఆమె తెలిపారు. జ్వరం, జలుబు,దగ్గు,గొంతు నొప్పి,శరీరా నొప్పులు, కండ్లకలక, తుమ్ములు, ముక్కు దిబ్బడ, చాతీ నొప్పి, నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు లేదా వ్యాధులు మూడు రోజులు కంటే ఎక్కువగా ఉన్నాయంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు. వైరల్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న వ్యక్తులతో ఆహారం, నీరు, బట్టలు పంచుకోకపోవడం మంచిది. తరుచూ చేతులు శుభ్రం చేసుకోవాలి. వీలైతే హ్యాండ్ సానిటిజర్ వాడాలి. తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు మోచేతి అడ్డు పెట్టుకోవాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్న వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచనలు చేస్తున్నారు. మార్కెట్ లో ఫ్లూ శాట్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, ఏడాదికి ఒకసారైనా ఆ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# ఎమ్మెల్యేలకు వాస్తు భయం

కరీంనగర్, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు పనులు ప్రారంభం అయ్యాయి. ఇటీవలే నిర్మించిన ఈ భవనానికి సిట్టింగ్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరమ్మత్తులు చేయించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ భవనానికి వాస్తు బాగా లేకపోవడం వల్లే అపశృతులు చోటు చేసుకుంటున్నాయని భావించి, వాటికి అనుకూలంగా మరమ్మత్తులు చేయిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది.హుజూరాబాద్ నుండి అప్రతిహతంగా గెలుస్తున్న ఈటల రాజేందర్ ఈ క్యాంపు అందుబాటులోకి షిఫ్ట్ అయిన తరువాత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారనే వాదన స్థానికంగా వినిపిస్తోంది. కొత్తగా నిర్మించిన ఈ భవనంలోకి మారిన తరువాత మంత్రివర్గంలో స్థానం కోసం ఊగిసలాడడం, ఆ తర్వాత పార్టీ నుంచి బయటకు రావడం, ఉప ఎన్నికలకు వెల్లడం, జనరల్ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం వంటి చర్యలు కూడా క్యాంప్ కార్యాలయానికి వాస్తు లేకపోవడమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.క్యాంపు ఆఫీసుకు సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో పాటు భవనంలోని డోర్లు ఏర్పాటు చేయాల్సిన చోట చేయకపోవడం వల్ల ఇందులో నివసించే వారికి భవిష్యత్తులో ఆటంకాలు ఎదురవుతాయన్న వాదనలు బలంగా వినిపించాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో గెలిచిన కౌశిక్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో కార్యకలాపాలు కొనసాగేందుకు వెనక ముందు ఆలోచించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలోనే హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు భవనంలోనే మరమ్మత్తులు ప్రారంభం కానున్నాయి.భవనాన్ని వాస్తుకు అనుగుణంగా సెట్ చేసిన తరువాత సిట్టింగ్ ఎమ్మెల్యే గృహ ప్రవేశం చేయనున్నట్టు సమాచారం. అందుకే గెలిచి ఆరు నెలలు అవుతున్న ఇప్పటి వరకు క్యాంపు ఆఫీస్ లో అడుగు పెట్టలేదట. విశాలంగా క్యాంపు ఆఫీస్ ఉన్నప్పటికీ.. ఇక్కడికి మాత్రం రావడం లేదట. వీణవంక తన స్వంత ఇంట్లోనే బస చేస్తున్నారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. మరోవైపు మంచిగా ఉన్న క్యాంపు ఆఫీస్ కి మరమ్మతులు చేయించడంపై విమర్శలు వస్తున్నాయి. మొత్తానికి రాజకీయ పార్టీ నేతలకు వాస్తు భయం పట్టుకుంది. ఈ విషయం గురించి మాట్లాడానికి కౌశిక్ నిరాకరిస్తున్నారు..

# రాజ్యసభ సీటు కోసం వీహెచ్ ప్రయత్నాలు

హైదరాబాద్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పదుల లొల్లి అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మంత్రి పదవులు, పీసీసీ చీఫ్ స్థానాలను ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. తాజాగా కాంగ్రెస్ లో చేరిన కేకే రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం కోసం రేస్ ప్రారంభమయింది. ఆ స్థానం తనకే ఇవ్వాలని సీనియర్ నేత వీ హనుమంతరావు డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో ప్రెస్ మీట్ పెట్టిన ఆయన.. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీ టికెట్ తనకు ఇస్తే గెలిచేవాడినని కానీ తనకు టిక్కెట్ విషయంలో అన్యాయం చేశారన్నారు.ఎనిమిదేళ్లుగా తనకు ఎలాంటి పదవీ లేదని ఆయినా పార్టీ విజయానికి కృషి చేసానని తెలిపారు. త్వరలో రాజ్యసభకు జరగనున్న ఉపఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేసారు. కేకే రాజీనామా చేయడం వల్ల ఒక్క రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. ఇప్పుడు ఉపఎన్నికలు నిర్వహిస్తే ఆ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుంది. అందుకే వీ హనుమంతరావు ముందుస్తుగానే గాంధీభవన్ లోనే ప్రెస్ మీట్ పెట్టి తన కోరికను వ్యక్తం చేశారు. అయితే తన రాజ్యసభ స్థానాన్ని మళ్లీ తనకు ఇచ్చే షరతుల మీదనే కేకే పార్టీ మారారాన్న ప్రచారం ఉంది. ఈ విషయంపై కాంగ్రెస్ వర్గాలు ధృవీకరించడం లేదు . కానీ పార్టీ మారగానే కేకే రాజీనామా చేయాల్సిన అవసరం లేదని ఇంకా చెప్పాలంటే..ఆయన పార్టీలో చేరాల్సిన అవసరం కూడా లేదని అంటున్నారు. పార్టీ మారకుండానే పార్టీ నేతగా చెలామణి కావొచ్చు.. ఆయన కుమార్తె హైదరాబాద్ మేయర్ ఇప్పటికే పార్టీ మారిపోయారు. కానీ విలువలు కాపాడినట్లుగా ఉంటుందని అలాగే.. తన రాజ్యసభ సీటు తనకు వస్తుందన్న నమ్మకంతోనే కేకే రాజీనామా చేసినట్లుగా తెలుస్తోంది. కేకే అలా రాజీనామా చేయగానే ఇలా సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు సలహాదారు పదవి ఇచ్చారు. కేబినెట్ హోదా కూడా ఇచ్చారు. ఈ కారణంతో ఆయన కాళీ చేసిన రాజ్యసభ సీటు ఆయనకు ఇవ్వకపోవచ్చన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో వీ హనుమంతరావు తన ప్రయత్నం తాను చేసుకోవడానికి తెర ముందుకు వచ్చినట్లుగా చెబుతున్నారు. ఒకప్పుడు ఏఐసిసిలో ప్రముఖ నేతగా ఉన్న వీహెచ్ ఇప్పుడు ప్రాధాన్యం కోల్పోయారు. సీనియర్ నేతగా ఆయనకు గుర్తింపు ఇస్తున్నా.. పదవుల గురించి మాత్రం ఆయన పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదు

# మెడికల్ కాలేజీలకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్, రేవంత్ రెడ్డి సర్కారుకు నేషనల్ మెడికల్ కమిషన్ షాకిచ్చింది. రాష్ట్రంలో ఎనిమిది కొత్త గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు అనుమతి నిరాకరించింది. 2024-25 విద్యాసంవత్సరానికిగానున గద్వాల, మెదక్, ములుగు, షాద్‌నగర్, నారాయణపేట, యాదాద్రి, కుత్బుల్లాపూర్, నర్సంపేటలలో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటకు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ దరఖాస్తు చేసుకుంది. ఒక్కో కాలేజీలో 50 సీట్లు కేటాయించాలని కోరింది. అయితే, అవసరమైన నిబంధనలు పాటించడంలో విఫలమయ్యారంటూ అనుమతిచ్చేందుకు ఎన్ఎంసీ నిరాకరించింది. నిబంధనల ప్రకారం.. కొత్తగా 50 ఎంబీబీఎస్ సీట్లతో వైద్య కళాశాల ఏర్పాటు కావాలంటే.. 14 మంది ప్రొఫెసర్లు, 20 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. అంటే మొత్తంగా 59 మంది బోధన సిబ్బంది తప్పనిసరిగా ఉండాలి. అయితే ఈ కొత్త 8 కాలేజీల్లో ప్రిన్సిపాళ్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు తప్ప మిగతా సిబ్బంది నియామకం జరగలేదు. ఇటీవల ఎన్ఎంసీ బృందం తనిఖీలకు వచ్చింది. ఈ సందర్భంగా అసలు ఫ్యాకల్టీ లేకపోవడంపై ఎంఏఆర్బీ( తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆయా కళాశాలల్లో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ.. ప్రిన్సిపాళ్లకు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారు. అలాగే కొత్త మెడికల్ కాలేజీల అనుబంధ ఆస్పత్రుల్లో అవుట్ పేషంట్స్, ఇన్‌పేషంట్స్‌పై కూడా ఎన్ఎంసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను వైద్యారోగ్యశాఖ 60 రోజుల్లోగా సవరించుకోవాల్సి ఉంటుంది. లేకపోతే అనుమతులు మంజూరుచేయరు. అయితే ఈ లోగా కొత్త కాలేజీలకు సంబంధించి నియామక ప్రక్రియ పూర్తికావటం అనేది అనుమానమే. ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందినవారిని కేటాయించినా.. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల నియామక ప్రక్రియ ఎప్పుడు ప్రారంభం అవుతుందో, ఎపుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచే కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులపై శ్రద్ధ పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సిబ్బంది నియామకాలకు సంబంధించి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ మొదటి నుంచీ వైద్యారోగ్యశాఖకు గుర్తు చేస్తున్నా పట్టించుకోలేదు.మెడికల్ కాలేజీల అనుమతి అంశాన్ని పునఃపరిశీలించాలని ఎన్ఎంసీని కోరాలని డీఎంఈ నిర్ణయించింది. మరోసారి దరఖాస్తు చేసేందుకూ కసరత్తు చేస్తోంది. కొత్త మెడికల్ కాలేజీల ప్రారంభం నుంచే అన్ని విభాగాలు, అనుబంధ బోధనాసుపత్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఎన్ఎంసీ నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. ఈ విషయమై డీఎంఈ ఉన్నతాధికారులు మాట్లాడుతూ....

షాద్‌నగర్, కుత్బుల్లాపూర్ మినహా మిగిలిన ఆరింటికి అనుమతులు వస్తాయని భావించాం. భవనాల సమస్య లేకున్నా కొన్నిచోట్ల అనుబంధ ఆసుపత్రులు, సిబ్బందిపై ఎన్ఎంసీ అసంతృప్తి వ్యక్తంచేసింది. బోధనా సిబ్బందిని సర్దుబాటు చేసే ప్రక్రియ కొనసాగుతుండగానే నిర్ణయం వెలువడింది. ఇప్పటికే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులు ఇచ్చాం. తాజా బదిలీల్లోనూ కొత్త వైద్య కళాశాలల్లోని పోస్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నాం. తనిఖీల సమయంలో లేని సదుపాయాలను తర్వాత సమకూర్చాం. అందుకే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఎన్ఎంసీని కోరుతామని డీఎంఈ అధికారులు అంటున్నారు. 8 కాలేజీల్లో కనీసం కొన్నింటినైనా ఈ ఏడాది ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నట్లు డీఎంఈ తెలిపింది. ఈ నెలాఖరు నాటికి మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముందని.. అన్ని అంశాలపై వైద్యారోగ్య శాఖ మంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు వివరించారు.

# వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో సంపుల నిర్మాణం

హైదరాబాద్, వర్షాకాలంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ చేపట్టింది తెలంగాణ సర్కార్. వాటర్ లాగింగ్ పాయింట్స్‌పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షపు నీళ్లు రోడ్లపై నిలకుండా సంపులు కడతామంటోంది తెలంగాణ సర్కారు. అందుకు సంబంధించి యాక్షన్ స్టార్ట్ చేసింది. ఈ మేరకు ఖైరతాబాద్ జంక్షన్, రాజ్ భవన్ రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సోమాజిగూడ ఆర్టీఏ ఆఫీస్ ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులను నిర్మించనున్నట్లు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ వెల్లడించారు. వర్షాకాలం వచ్చేసింది. చినుకు పడితే హైదరాబాద్ నగర వాసుల్లో వణుకు పుడుతుంది. ఎక్కడ మ్యాన్ హోల్స్ ఉన్నాయో తెలియని పరిస్థితి. కొన్ని ప్రాంతాల్లో అయితే వర్షపు నీటిప్రవాహానికి గల్లీలన్నీ నీట మునిగిపోతాయి. వరద ఉధృతి తీవ్రంగా ఉంటుంది. వాటిని అధిగమించడం కోసం సరికొత్త ప్రణాళికలు రూపొందించారు బల్దియా అధికారులు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు దానకిశోర్. వర్షకాలంలో నీళ్లు నిలిచి ఉండే 140 ప్రాంతాల్లో.. సంపులు నిర్మించడానికి తగిన స్థలాన్ని గుర్తించాలని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌ను ఆయన ఆదేశించారు. మొదటగా ఖైరతాబాద్ జోన్, జూబ్లీహిల్ సర్కిళ్లలో సంపులు నిర్మిస్తామన్నారు దానకిశోర్. మొత్తం 11 ప్రాంతాల్లో 20 కోట్ల రూపాయలతో 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపులు నిర్మిస్తామని వెల్లడించారు. వర్షం కురిసే సమయంలో ఈ సంపుల్లో నీటిని సేకరించి.. సమీపంలో ఉన్న నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లు, ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్. మొత్తంగా.. సీఎం ఆదేశాలతో వాటర్ లాగింగ్ ప్రాంతాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు మున్సిపల్ శాఖ అధికారులు. త్వరతగతిన సంపులు నిర్మించేందుకు స్థల సేకరణలో బిజీ అయ్యారు.

# 70 ఏళ్లు... 70 అడుగుల వినాయకుడు

హైదరాబాద్, వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా సెప్టెంబరు 07 శనివారం వినాయక చవితి. విగ్రహాల తయారీ జోరందుకుంటోంది. ఊరూరా కొలువుతీరే మండపాలన్నీ ప్రత్యేకమే అయినా.. ఖైరతాబాద్ గణేష్ సందడే వేరు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఖైరతాబాద్ వినాయకుడికి విగ్రహం ఈ ఏడాది 70 అడుగులు రూపుదిద్దుకోనుంది. నిర్జల్ ఏకాదశి సందర్భంగా ఇప్పటికే కర్రపూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సరిగ్గా వినాయకచవితికి వారం ముందు స్వామివారి విగ్రహం పూర్తిస్థాయిలో సిద్ధమవుతుందని ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది సప్తముఖ మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ వినాయకుడు పూజలందుకోనున్నాడు ఈ మేరకు ప్రధాన శిల్పి చినస్వామి రాజేంద్రన్ సహా నిపుణులంతా ఇప్పటికే పనుల్లో వేగం పెంచారు. ఈ ఏడాది పరిస్థితుల ప్రకారం ప్రపంచ శాంతితో పాటూ అందరికీ ఆయురారోగ్యాలు కలిగేందుకు సప్తముఖ గణపయ్యను పూజించాలని చెప్పారు దివ్యజ్ఞాన సిద్ధాంతి గౌరీభట్ల విఠల శర్మ. ఆయన సూచనల మేరకు ఈ ఏడాది సప్తముఖాలతో వినాయకుడిని తయారు చేస్తున్నామని చెప్పింది ఉత్సవకమిటీ. 7 తలలు, 14 చేతులు, తలలపై నాగసర్పాలు... పీఠం అన్నీ కలిపి 70 అడుగుల ఎత్తులో భారీ లంబోదరుడు కొలువు తీరనున్నాడు.గతంలో తయారైన సప్తముఖ గణపతికి భిన్నంగా ఈ సారి విగ్రహాన్ని తయారుచేస్తున్నట్టు శిల్పి చెప్పారు. ఈ నెల 17 న నమూనా చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు. ఖైరతాబాద్ గణేశుడికి 70 ఏళ్ల చరిత్ర ఉంది..1954లో ఒక్క అడుగు వినాయకుడిని ఉత్సవాలు ప్రారంభించారు. ఆ తర్వాత ఏడాదికో అడుగు పెంచుకుంటూ 60 అడుగులకు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఏడాది 70వ సంవత్సరం కావడంతో ఏకండా 70 అడుగు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. పూర్తిగా మట్టితో తయారుచేసిన ప్రతిమను మాత్రమే ప్రతిష్టిస్తామని ఉత్సవకమిటీ సభ్యులు పేర్కొన్నారు. వినాయక నవ రాత్రులు అంటే ఖైరతాబాద్ ప్రత్యేకం అయినప్పటికీ భాగ్యనగరంలో బాలాపూర్, చార్మినార్,బడి చౌడీ వంటి ప్రాంతాల్లోనూ వైభవంగా వేడుకలు నిర్వహిస్తారు. పదకొండు రోజుల పాటూ పూజలందించడం ఒకెత్తైతే. నిమజ్జన వైభవం చూసేందుకు రెండుకళ్లు సరిపోవు.నవరాత్రు లు పూర్తైన తర్వాత పదో రోజు ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేరుస్తారు.

# తెలంగాణలో గ్రూప్ 2, 3 పరీక్షలు వాయిదా వేశారా..?

హైదరాబాద్, తెలంగాణలో గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పోస్టులు పెంచి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థుల రిక్వెస్ట్‌ను పరిగణనలోకి తీసుకుని ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. రీ షెడ్యూల్ అయిన తెలంగాణ గ్రూప్ 2, గ్రూప్ 3 ఎగ్జామ్ డేట్లు అని ఓ ప్రకటన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆ నోటీసుపై టీజీపీఎస్సీ అధికారులు స్పందించారు.తెలంగాణలో త్వరలో జరగనున్న గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల తేదీలు మార్చేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ ప్రకటనలో వాస్తవం లేదని, అదంతా ఫేక్ న్యూస్ అని టీజీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. అభ్యర్థులు వాటిని నమ్మకూడదని, అధికారిక ప్రకటనల్ని మాత్రమే విశ్వసించాలని సూచించింది. గ్రూప్ 2 ఎగ్జామ్ ఆగస్టులో జరగాల్సి ఉండగా, నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహించడానికి టీజీపీఎస్సీ రీషెడ్యూల్ చేసిందని ప్రచారం జరిగింది. అదే విధంగా గ్రూప్ 3 ఎగ్జామ్ నవంబర్ 24, 25 తేదీలకు వాయిదా వేసినట్లు టీజీపీఎస్సీ పేరుతో ఓ ప్రకటన వైరల్ అయింది. దానిపై టీజీపీఎస్సీ స్పందించి క్లారిటీ ఇచ్చింది. గ్రూప్ 2, గ్రూప్ 3 నియామక పరీక్షలను వాయిదా వేయలేదని, అభ్యర్థులు ఇలాంటివి నమ్మవద్దని సూచించారు. తెలంగాణలో మొత్తం 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 29 డిసెంబర్ 2022న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఒక్కో పోస్టుకు దాదాపు 700 మంది చొప్పున పోటీ నెలకొంది. గత ఏడాది నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికలు రావడంతో వాయిదా వేశారు. తాము అధికారంలోకి రాగానే జనవరిలో గ్రూప్ 2 ఎగ్జామ్స్, వెంటనే గ్రూప్ 3 సైతం నిర్వహిస్తామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది. అసెంబ్లీ ఎన్నికలు జరగడం, బీఆర్ఎస్ ఓడిపోవడం జరిగిపోయాయి. కాంగ్రెస్ తెలంగాణలో తొలిసారి అధికారంలోకి రాగా, జనవరిలో నిర్వహించాల్సిన గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశారు. టీజీపీఎస్సీ కొత్త చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించి పోస్టుల భర్తీపై ఫోకస్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించాల్సి ఉంది. కానీ పోస్టులు పెంచడంతో పాటు పరీక్షను వాయిదా వేసి, రీషెడ్యూల్ చేయాలన్న డిమాండ్ వస్తోంది. అభ్యర్థులు టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ సహా వీలున్న చోట నిరసన తెలుపుతున్నారు. డీఎస్సీ సైతం పోస్టులు పెంచాలని, పరీక్షలు వాయిదా వేసి పకడ్బందీగా నిర్వహించాలని కోరుతున్నారు. మహిళా అభ్యర్థులు సైతం రాత్రి అని చూడకుండా ఓయూ వద్ద నిరసన తెలిపారు. సిలబస్ చాలా పెంచారని, తక్కువ సమయంలో సబ్జెక్ట్ చదవడం పూర్తి కాదని, ప్రభుత్వం తమ సమస్యల్ని పట్టించుకోవాలన్నారు.

# ఇల్లెందులో పవర్ రిజర్వాయర్

ఖమ్మం: తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి. బొగ్గు ఉత్పత్తితోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో మహారత్న కంపెనీలకు దీటుగా లాభాలు గడిస్తోంది. తాజాగా వినూత్న ఆలోచనతో తెలంగాణలో పవర్ రిజర్వాయర్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. సంస్థతోపాటు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో భాగస్వామి కావాలని భావిస్తోంది.సాధారణంగా రిజర్వాయర్ అంటే.. మనకు ఆనకట్టలు, డ్యాంలు గుర్తొస్తాయి. కానీ, పవర్ రిజర్వాయర్ పేరుతో సింగరేణి కొత్తరకంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తోంది. ఇందుకు బొగ్గు నిల్వలు పూర్తయిన గనిని ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందులో పీఎస్పీపీ(పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్) నిర్మించబోతోంది. దిగువన ఒక రిజర్వాయర్, పైన ఒక రిజర్వాయర్ నిర్మించి విద్యుత్ డిమాండ్ తక్కువగా(ఆఫ్ పీక్ అవర్స్) ఉన్నప్పుడు కింది రిజర్వాయర్ నుంచి నీటిని పైకి తోడిపోస్తారు. పవర్ డిమాండ్ (పీక్ అవర్స్) ఉన్నవేళల్లో ఆ రిజర్వాయర్ నుంచి కిందకు పంపిస్తూ జలవిద్యుత్తు ఉత్పత్తి చేస్తారు.ఇక నీటిని ఎత్తిపోయడానికి సౌర విద్యుత్ వినియోగించేలా సింగరేణి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తిని హైబ్రీడ్ పవర్ జనరేషన్ అని కూడా అంటారు. ప్రైవేటు రంగంలో ఇలాంటి ప్లాంట్లు వస్తున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి ఆ దిశగా ఆలోచన చేయడం శుభ పరిణామం.ఈ హైబ్రిడ్ పవర్ జనరేషన్ సింగరేణికి చాలా ఈజీ. భూగర్భ గనులు అయినా, ఓపెన్‌కాస్ట్ గనులు అయినా కిలోమీటర్లకొద్దీ తవ్వుతారు. ఓసీపీల్లో బొగ్గు నిల్వలు పూర్తయిన వాటిని హైబ్రిడ్ పవర్ జనరేషన్‌కు ఉపయోగించుకోవాలని సింగరేణి భావిస్తోంది. వాటిలో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంటు నిర్మాణాలు చేపట్టాలని ప్లాన్‌చేస్తోంది.సింగరేణి యాజమాన్యం ఆలోచన వెనుక రెండు లాభాలు ఉన్నాయి. ఒకటి సంస్థకు అవసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవడం. తర్వాత కమర్షియల్‌గా సంస్థకు అదనపు లాభాలు చేకూర్చడం. ఇక థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పెరుగుతన్న కాలుష్యం నియంత్రించే ఆలోచన. ఇలా అన్నిరకాల ప్రయోజనాల కోసం సింగరేణి హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తి వెనుక ఉన్నాయి.సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి దిశలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అవి దేశంలో పెరగాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో థర్మల్ ప్లాంట్లపై ఆధారపడే అవసరం ఉండదు. ఈ క్రమంలోనే తెలంగాణలో సింగరేణి వినూత్న ఆలోచన చేసింది.ప్రస్తుతం సింగరేణి సంస్థ ఇల్లెందులో 100 మెగావాట్ల పీఎస్పీపీతో పవర్ రిజర్వాయర్ నిర్మించాలని భావిస్తోంది. ఇందుకు రూ.6 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది. తద్వారా నిరుపయోగంగా ఉండిపోయే గని ప్రాంతాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చు. అని సింగరేణి ఈ దిశగా అడుగులు వేస్తోంది.

# అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే కార్పొరేటర్ బూతు పురాణం

**బోడుప్పల్ మున్సిపల్ ఒకటవ డివిజన్ కార్పోరేటర్ నిర్వాకం**

మేడ్చల్: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల లోని క్రాంతి కాలనీ రోడ్ నెంబర్ 4 లో కాలనీ వాసులు ఆందోళనకు దిగారు. డ్రైనేజీ, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్యని అడగగా వల్గర్ గా మాట్లాడంటూ దిగిన కాలనీ ప్రజలు నిరసనకు దిగారు.

ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అతి పెద్ద కాలనీన క్రాంతి కాలనీ అభివృద్ధికి నోచుకోక గ్రామాల కంటే అద్వానంగా ఉందని అవేదన వ్యక్తం చేసారు. ప్రతి ఇంటికి కొంత ఎమౌంట్ పోగుచేసి డ్రైనేజీ నిర్మించుకున్నాము. రోడ్ల కోసం కార్పొరేటర్ జంగయ్య ని అడిగితే నోటికి వచ్చినట్లు బూతులు మాట్లాడారని వారు తెలిపారు. మేము సిటీలో ఉన్నామా గ్రామంలో ఉన్నామా అనే విధంగా ఇక్కడి పరిస్థితి ఉందన్నారు..

స్కూల్ బస్సులు బురదలో దిగపడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని సార్లు అభివృద్ధి కోసం పిర్యాదు చేసిన ఏ ఒక్కరూ పట్టించుకోలేదు స్థానికులు అవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన ధర్నాలో కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిక్కుల్లో సిద్ధరామయ్య...

బెంగళూరు: కర్ణాటకలో మరోసారి తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఈసారి ఏకంగా సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబంపైనే తీవ్ర ఆరోపణలు రావడం పెను సంచలనంగా మారింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ -ముడా కుంభకోణం కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబానికి పాత్ర ఉందని ఆరోపిస్తూ.. ఓ సామాజిక కార్యకర్త పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోని మైసూరులోని విజయనగర్ పోలీస్ స్టేషన్‌లో సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు.ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతమ్మ, కుమారుడు కర్ణాటక ఎమ్మెల్సీ యతీంద్ర కూడా ఉన్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు మొత్తం 9 మందిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం సీఎం సిద్ధరామయ్య కనుసన్నల్లోనే జరిగిందని ఇప్పటివరకు ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ ముడా స్కామ్ ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ.. భారీగా లబ్ధి పొందారని తాజా ఫిర్యాదులో ఆరోపించారుముడా భూ కేటాయింపుల కుంభకోణంలో సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ, ముడా అధికారులతోపాటు మైసూరు జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారుల పాత్ర ఉందని స్నేహమయి కృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేశారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించిన మైసూరు పోలీసులు.. ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్




నమోదు చేయకపోవడం గమనార్హం.సీఎం సిద్ధరామయ్య, ఆయన కుమారుడు యతీంద్ర రూ. 4 వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారని కర్ణాటక బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సీఎం సొంత జిల్లా మైసూరులో తన భార్య పార్వతమ్మ పేరుమీద చట్టవిరుద్ధంగా రూ.కోట్ల విలువ గల భూములను కేటాయించుకున్నారని.. బీజేపీ నేత ఆర్ అశోక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉందని వాదిస్తున్నారు. అయితే ఈ కుంభకోణం విషయం బయటికి రాకుండా ఉండేందుకు.. ఆ అధికారులను సిద్ధరామయ్య సర్కార్ ఆగమేఘాల మీద ట్రాన్స్‌ఫర్ చేసిందని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం వివరాలు పూర్తిగా బయటికి రావాలంటే సీబీఐ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణల ప్రకారం.. మైసూరు నగర శివార్లలోని గ్రామీణ ప్రాంతాల్లో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. అయితే ఆ భూములను సేకరించిన కర్ణాటక ప్రభుత్వం.. వాటికి బదులుగా మైసూరు నగరంలోపల అత్యంత ఖరీదైన ప్రాంతాలైన విజయనగర్, దట్టగల్లీ, జేపీ నగర్, ఆర్టీ నగర్, హంచయా-సతాగల్లీలో.. భూములను కేటాయించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం భూమిని ప్రభుత్వం సేకరిస్తే.. నగరంలో అర ఎకరం భూమిని కేటాయించారు. అయితే ముఖ్యమంత్రి కుటుంబానికి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో భూములను కేటాయించాలని ఎవరు సిఫారసు చేశారని బీజేపీ నేత ఆర్ అశోక్ ప్రశ్నించారు. మంత్రివర్గం అనుమతి లేకుండా భూములు కేటాయించే అధికారం ఎవరికి ఉంటుందని.. ముఖ్యమంత్రికి తెలియకుండానే ఇంత భారీ కుంభకోణం జరిగిందా అని నిలదీశారు. అయితే ముడా భూ కుంభకోణం గురించి బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ఆరోపణలను ఖండించిన ముఖ్యమంత్రి.. తమ కుటుంబానికి ఆ భూములను ఎవరు, ఎలా కేటాయించారో తనకు తెలియదని వెల్లడించారు. అయితే ఈ భూ కేటాయింపులు బీజేపీ ప్రభుత్వ హయాంలోనే జరిగినట్లు తెలిపారు. రింగ్‌రోడ్డుకు సమీపంలో తన భార్య పేరుమీద 3.16 ఎకరాల భూమి ఉన్నది నిజమేనని పేర్కొన్నారు. తమ భూమిని సేకరించకుండానే ముడా అధికారులు అక్కడ లే అవుట్ వేసి.. లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు. చట్ట ప్రకారం తమ భూములకు బదులుగా వేరేచోట భూములు ఇస్తామని ముడా అంగీకరించిందని.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇదంతా బీజేపీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని స్పష్టం చేశారు.

# సెల్ ఫోన్ దొంగల అరెస్టు

హైదరాబాద్: సెల్ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను లంగర్ హౌస్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం సాజిత్, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ వాలిద్ హుస్సేన్ ఈ ముగ్గురు ఆటోను తీసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని దొంగలించిన సెల్ ఫోన్ లను నిజామాబాద్ లోని సైయద్ రెహమతుల్లాకు అమ్ముతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు... వారి వద్ద నుండి సుమారు 30 సెల్ ఫోన్ లోనూ స్వాధీనం చేసుకున్నారు. ఒకరు ఆటో నడిపిస్తుంటే ఇద్దరు నిందితులు ఆటో వెనుకాల కూర్చుని వారు కూడా ప్యాసింజర్లల వ్యవహరిస్తూ మాయమాటలు చెప్పి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.... మహమ్మద్ సాజిద్ కు రిసీవర్ జైల్లో పరిచయం అయినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రేమ వ్యవహారంలో తల్వార్ తో దాడి

## దంపతుల మృతి..కొడుకు కూతురుల పరిస్థితి విషమమం

వరంగల్: వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. పాపయ్యపేట శివారు పదహారు చింతల్ లో తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్ బానోతు సుగుణతో పాటు కుమారుడు మదన్, కూతురు దీపిక పై తల్వార్ తో దాడి జరిగింది. ఈ దాడిలో బానోతు సుగుణ అక్కడికక్కడే మృతిచెందగా... శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. కుమారుడు, కూతురు తీవ్ర గాయాలు పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం కి తరలించారు. ప్రేమ వ్యవహారంలో మేకల బన్నీ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డట్టు బంధువులు ఆరోపించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రులకు పరీక్షే

న్యూఢిల్లీ, వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమల్లోకి వచ్చే వరకు దేశంలో అనునిత్యం ఏదో ఒక మూల ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. యావత్ ప్రపంచం ఆసక్తిగా చూసిన లోక్‌సభ ఎన్నికలు ముగిసాయో లేదో.. ఏడు రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను తారుమారు చేసే పరిస్థితి లేనప్పటికీ.. ఓ రెండు రాష్ట్రాల్లో మాత్రం ముఖ్యమంత్రులకు అగ్నిపరీక్షగా మారాయి. ఉప ఎన్నికల్లో ఆయా సీట్లు గెలుపొందితేనే ముఖ్యమంత్రి పదవి పదిలంగా ఉంటుంది. లేదంటే సొంత పార్టీలోనే అసమ్మతిని ఎదుర్కొంటూ పదవిని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. బిహార్‌లోని రుపౌలి, మధ్యప్రదేశ్‌లోని అమర్‌వాడా, పంజాబ్‌లోని జలంధర్ వెస్ట్, హిమాచల్ ప్రదేశ్‌లోని డేహ్రా, హమీర్‌పూర్, నాలాగఢ్, బెంగాల్‌లోని రాయ్‌గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మాణిక్‌తలా, తమిళనాడులోని విక్రవండి, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగళౌర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు జరగ్గా.. హిమాచల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఈ ఎన్నికల ఫలితాలు గుబులు రేకెత్తిస్తున్నాయి.ఈ రాష్ట్రంలో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ ఏడాది మార్చిలో రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరడంతో ఉప-ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీలో ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్ (డెహ్రా), ఆశిష్ శర్మ (హమీర్‌పూర్, కేఎల్ ఠాకూర్ (నాలాగఢ్) మళ్లీ తమ తమ స్థానాల నుంచే పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి వారు బీజేపీ టికెట్‌పై బరిలోకి దిగగా.. ఈ ముగ్గురినీ ఓడించేందుకు సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఏకంగా తన సతీమణి కమలేశ్ ఠాకూర్‌ను డెహ్రా నుంచి బరిలోకి దించారు. హమీర్‌పూర్ జిల్లాకు చెందిన సుఖు, అదే జిల్లాలోని నదౌన్ నుంచి ఎమ్మెల్యేగా ఉండగా.. ఇప్పుడు సొంత జిల్లా కేంద్రం హమీర్‌పూర్ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో గెలుపు తన ప్రతిష్టకు సవాలుగా మారింది. కొద్ది నెలల క్రితం ఈ రాష్ట్రంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుపొందేంత సంఖ్యాబలం ఉన్నప్పటికీ ఓటమిపాలై ఘోర పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో తన సతీమణితో పాటు తన సొంత జిల్లాలో గెలిచి తీరాల్సిన అనివార్యత ఏర్పడింది. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగిన మూడు సీట్లలో ఓడినా ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేనప్పటికీ.. ముఖ్యమంత్రి సుఖు అసమర్థతను మరోమారు చాటి చెప్పినట్టవుతుంది. ఫలితంగా ఆయనకు పదవీగండాన్ని తెచ్చిపెడుతుంది. అందుకే ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న కసితో పనిచేసి, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 13 నియోజకవర్గాల్లో గెలుపొందుతామని ప్రకటించిన ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ), కేవలం 3 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పైగా 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 42 శాతం ఓట్లు సాధించి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్న ఆ పార్టీ, లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 26 శాతానికి దిగజారింది. సరిగ్గా ఈ తరుణంలో జలంధర్ వెస్ట్ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో గెలుపు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్‌కు అనివార్యంగా మారింది. లేదంటే తలెత్తబోయే రాజకీయ పర్యవసానాలు ఆయనకు తెలుసు. అందుకే బీజేపీ అభ్యర్థి శీతల్ అంగురాల్‌ను ఓడించేందుకు ఆప్ అభ్యర్థి మోహిందర్ భగత్ కోసం సీఎం మాన్ యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారు. ఆప్ తరఫున గెలుపొంది సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న శీతల్, లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి జలంధర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి చరణ్‌జీత్ సింగ్ చన్నీ చేతిలో ఓడిపోయారు. బీజేపీలో చేరే క్రమంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ఈ ఎన్నికలు అటు బీజేపీకి, ఇటు ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారాయి. లోక్‌సభ ఎన్నికల్లోనూ విపక్ష కూటమి లో ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విడివిడిగానే పోటీ చేసి తలపడ్డాయి. ఈ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ 5 పర్యాయాలు కౌన్సిలర్‌గా గెలుపొందిన సురీందర్ కౌర్‌ను బరిలోకి దించినప్పటికీ, బీజేపీ-ఆప్ మధ్యనే ముఖాముఖి పోరు నెలకొంది. ఈ పోరులో గెలిస్తేనే భగవంత్ మాన్ పదవీగండం నుంచి బయటపడతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఉత్తరాఖండ్, బిహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీలు మారిన నేపథ్యంలో రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మారిన పార్టీ నుంచి మళ్లీ పోటీకి దిగిన ఆ నేతలకు గెలుపు సవాలుగా మారగా, ప్రత్యర్థి పార్టీలు ఎలాగైనా సరే తమ పార్టీ వీడిన నేతను ఓడించి బుద్ధి చెప్పాలని చూస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో జరిగిన ఉప ఎన్నికలు, జులై 13న వెలువడనున్న ఫలితాలు సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

# పురుగుల అన్నం పెడుతున్నారు సార్

నల్గొండ: తమ స్కూల్ లో పురుగుల అన్నం పెడుతున్నారని, ప్రహరీ గోడ నిర్మించక పోవడంతో పాములు, పందులు తమ క్లాస్ రూమ్ లాల్లోకి వస్తున్నాయని వాపోతూ నల్గొండ జిల్లా, చండూర్ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు విద్యార్థులు. చండూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్లాస్ లను బైకాట్ చేసి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రహరీ గోడ లేకపోవడంతో పందులు, పాములు వస్తున్నాయని అన్నారు. ఇక తాము కూర్చునే బెంచిలు అన్ని విరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు .ఉన్నతాధికారులు కలపించుకొని తమ సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు విద్యార్థులు

# రోడ్డు ప్రమాదంలో మిస్టర్ తెలంగాణ మృతి

హైదరాబాద్, తెలంగాణలో విషాదం నెలకుంది. మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత, మోడల్, ప్రముఖ బాడీబిల్డర్ మహ్మద్ సోహైల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు విడిచాడు. ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న స్క్రాప్ ఆటోని ఢీకొంది. సోహైల్ అతని మిత్రుడు మహ్మద్ ఖదీర్‌తో కలిసి జూన్ 29న సిద్దిపేట నుంచి మిరిదొడ్డి వైపునకు వెళ్తుండగా ఈ యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సోహైల్‌ను వెంటనే స్థానికంగా ఉన్న హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌కు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ సోహైల్ కన్నుమూశాడు. సోహైల్ స్వస్థలం సిద్ధిపేట. తెలంగాణలోని పేరున్న బాడీ బిల్డర్లలో అతడి పేరు ముందు వరసలో ఉండేది. 23 ఏళ్ల వయస్సులోనే బాడీ బిల్డర్‌గా సోహైల్ పలు ఛాంపియన్ షిప్‌లు గెల్చుకున్నాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొని విజేతగా నిలిచాడు. సోహైల్ చనిపోవడంతో.. సిద్ధిపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. పిన్న వయస్సులో సోహైల్ మరణాన్ని అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. బాడీబిల్డింగ్‌లో మంచి భవిష్యత్తు ఉన్న తన ప్రియమైన స్నేహితుడిని కోల్పోయినందుకు అతని స్నేహితుడు అఫ్రిది విచారం వ్యక్తం చేశాడు. కేసు నమోదు చేసుకున్న మిరుదొడ్డి పోలీసులు అతివేగమే ప్రమాదానికి కారణమని తెలిపారు.

# రుణమాఫీ అడుగులు...

హైదరాబాద్, రైతు రుణమాఫీ... దీని కోసం తెలంగాణ రైతులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి చూపిస్తామని లోక్‌సభ ఎన్నికల ముందు సవాల్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు. అన్నట్టుగానే వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. వచ్చే వారం నుంచే పంట రుణమాఫీ ప్రారంభంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందు కోసం అవసరమైన నిధులను సమకూర్చుకుంటోంది. రెండు రోజుల్లోనే రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే... పంట రుణమాఫీకి సంబంధించి... మార్గదర్శకాలను అధికారులు సిద్ధం చేశారు. ఆ ఫైల్ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టేబుల్‌పైకి వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో మార్గదర్శకాలకు ఆమోద్రముద్ర పడుతుంది.

తెలంగాణ రైతులకు రూ. 2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఆ సమయంలో తీసుకున్న 2లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేసేందుకు... సుమారు 31 వేల కోట్లు అవసరమవుతాయని కూడా... కేబినెట్ ప్రాథమికంగా అంచనా వేసింది. దీంతో.. నిధుల సమీకరణను వేగవంతం చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే 10వేల కోట్ల రూపాయల వరకు సమకూర్చుకున్నట్టు తెలుస్తోంది. మిగతా 21 వేల కోట్ల రూపాయలు సేకరించేందుకు మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్‌లో 4వేల కోట్లు, మేలో 4వేల కోట్లు, జూన్‌లో 5వేల కోట్ల రూపాయల చొప్పున మార్కెట్ రుణాలను సేకరించారు. జులై, ఆగస్టు నెలల్లో తీసుకునే మార్కెట్ రుణాల్లోనూ కొన్ని నిధులను రుణమాఫీకి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జులైలో 6వేల 500 కోట్లు.. ఆగస్టు నెలలో 5వేల కోట్లు రుణం తీసుకోవాలని భావిస్తోంది. అలాగే... హైదరాబాద్ చుట్టుపక్క లున్న ప్రభుత్వ భూములను ప్రైవేట్ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి... రుణాలు తీసుకోవాలని కూడా ఆలోచిస్తోంది. ఆ విధంగా మరో 10వేల కోట్ల రూపాయలు సమకూర్చుకోవాలని కసరత్తు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం.రుణమాఫీని మూడు దశలుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేయనుంది. ఆ తర్వాత ఒకటిన్నర లక్ష వరకు ఉన్న పంట రుణాలు మాఫీచేసి... చివరిగా మూడో దశలో రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేయాలని ఆలోచిస్తోంది. ఇలా చేస్తే... కాస్త ఆర్థిక భారం తగ్గించుకోవచ్చని... నిధుల సమీకరణకు కూడా సమయం ఉంటుందనేది తెలంగాణ ప్రభుత్వం యోచన. అయితే... మూడ విడతల్లో రుణమాఫీ చేసినా... మొత్తం ప్రక్రియ రోజుల వ్యవధిలోనే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏది ఏమైనా... వచ్చే వారంలో.... అంటే ఈనెల 15 తర్వాత రుణమాఫీని ప్రారంభించే అవకాశం ఉందని.. ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. రైతు రుణమాఫీతోపాటు.. రైతు భరోసాపై కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేసేందుకు... ఇప్పటికే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తోందిఖమ్మంతో మొదలుపెట్టి... ఈనెల 22 వరకు ఉమ్మడి జిల్లాల వారిగా వర్క్‌షాప్స్ నిర్వహిస్తోంది. రైతులు, రైతు సంఘాల నేతల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోంది. అందరి అభిప్రాయాలు సేకరించాక... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్‌కమిటీ విధివిధానాలపై ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తుంది. ఆ నివేదిక వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సభ ముందు పెడతారు. సభలోనే రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉంది.

**రుణమాఫీ వారికి నో**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలలో ప్రధానమైనది రైతు రుణమాఫీ. ఆ రుణమాఫీకి సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ రుణమాఫీ కోసం దాదాపు 31 వేల కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇవ్వడంతో రుణమాఫీ పథకానికి సంబంధించి ప్రభుత్వం అర్హులను గుర్తించే పనిలో పడింది. నిధుల లభ్యత లేని కారణంగా.. అర్హులకే రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా షాకింగ్ నిర్ణయం తీసుకుంది.మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రుణమాఫీ వర్తింప చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రుణమాఫీ కోసం అవసరమయ్యే 31 వేల కోట్లకు.. ప్రభుత్వం ఇప్పటికే 10,000 కోట్లను సిద్ధం చేసుకుంది. టీజీ ఐఐసీ భూములను బ్యాంకులకు తనఖా పెట్టి మరో 10 వేల కోట్లను సమీకరించనుంది. రుణాల రూపంలో మరో 10 వేల కోట్లను ఏర్పాటు చేసుకోనుంది. ఒకే దఫాలో రెండు లక్షల పంట రుణాన్ని మాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆగస్టులోగా ఈ రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి రుణమాఫీ పథకం ప్రధాన కారణమైంది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రుణమాఫీ విషయంలో పిల్లి మొగ్గలు వేయడంతో.. అలాంటి పరిస్థితి తలెత్తకూడదని రేవంత్ ప్రభుత్వం కట్టుదిట్టంగా అడుగులు వేస్తోంది. నిధుల లభ్యత లేకపోయినప్పటికీ.. ఉన్న వనరుల ఆధారంగా నిధులను సమీకరించుకుంటున్నది. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఆగ్రహం వ్యక్తం కాకముందే.. రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. అయితే ఈ రైతు రుణాల జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులను మొదట మినహాయించాలి అనుకున్నప్పటికీ.. ఆ తర్వాత ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ప్రజా ప్రతినిధులు మినహా, మిగతా వారందరి రుణాలను మాఫీ చేసేందుకే ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

# ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**విస్తృతంగా ప్రచారం కల్పించండి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై అధికారులతో సమీక్ష**

కరీంనగర్: ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులతో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుంచి తప్పిపోయిన, పారిపోయిన, బిక్షాటన చేసే 14 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తర్వాత వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకు పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అలాగే షాపింగ్ మాల్లు, వివిధ దుకాణాలు, అపార్ట్మెంట్లు, వివిధ ప్రాంతాల్లో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే కేసులు బుక్ చేయాలని సూచించారు. బాల కార్మికులకు సంబంధించిన సమాచారం తెలిస్తే అధికారులు వెంటనే వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్, పోలీసు, కార్మిక శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన వివరాలు అందించేందుకుగాను ఒక ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ఫోన్ నెంబర్ పై జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామాలు, వాడవాడనా విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. చిన్నారులు పనిలో కాదు బడిలో ఉండాలని గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారిని ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పటివరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఎంతమంది చిన్నారులను గుర్తించారు.. వారి సంరక్షణ.. తీసుకున్న చర్యలు.. కేసులు నమోదు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శామ్యూల్, బీసీడీవో అనిల్ ప్రకాష్, డిసిపిఓ శాంత, డిఐఓ సాజిదా హత హరి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రవీందర్, సీడబ్ల్యూసీ మెంబర్ కళింగ శేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ తో సంబంధం లేదు

హైదరాబాద్, తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలు సంచలన విషయాలు బయటకువచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు రాసిన సంచలన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా నుంచి పోలీసులకు రాసిన ఓ లేఖ ఆలస్యంగా బయటకు వచ్చింది. జూన 23న ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో నాకు సంబంధం లేదని లేఖలో పేర్కొన్నారు. జూన్ 26న తాను ఇండియాకు తిరిగి రావాల్సి ఉండేదని.. అనుకోకుండా ఆరోగ్యం సహకరించక పోవడంతో అమెరికాలోనే ఉండాల్సి వచ్చిందని వివరించారు. గత కొంతకాలంగా క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అమెరికాలోని వైద్యుల సూచన మేరకే చికిత్స తీసుకుంటున్నట్లు ప్రభాకర్ వెల్లడించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కానీ ప్రస్తుతం నేను అనారోగ్యంతో బాధపడుతున్నా. నాకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తోపాటు ఇప్పుడు బీపీ కూడా విపరీతంగా పెరిగింది. అందుకే రాలేకపోతున్నా. కావాలనే నాపై కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాలకు లీకులు ఇస్తున్నారు. ఇప్పటికే నాతోపాటు నా కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తనకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తో పాటు ఇప్పుడు బీపీ పెరిగిందని ప్రభాకరరావు లేఖలో తెలిపారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాకు లీకులిస్తున్నారని.. దీని వల్ల తాను, తన కుటుంబం మానసికంగా ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ఓ పోలీస్ అధికారిగా తాను ఎలాంటి తప్పూ చేయలేదని.. చట్టపరంగా విచారణ జరిపించాలని కోరారు. ఆరోగ్య సమస్యల నుంచి పూర్తిగా కోలుకున్నాక.. పోలీసుల ముందు హాజరై అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతానని లేఖలో స్పష్టం చేశారు. , బీఆర్ఎస్ హయాంలో అనధికారికంగా రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు, కొందరు ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపణలున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేశారనే అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ మాజీ అధికారులు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావుపైనా ఇప్పటికే నాన్ బెయిలబుల్ పీటీ వారెంట్ జారీ అయ్యింది. ఇటీవలే ఈ కేసుకు సంబంధించి నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. కేసు విచారణలో ఉ ండగానే పలు సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ అంశంపై సిట్ పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతోంది. ఓ పోలీస్ అధికారిగా నేను ఎలాంటి తప్పు చేయలేదు. టెలీకాన్ఫరెన్స్ లేదా మెయిల్ ద్వారా ఎలాంటి సమాచారం ఇవ్వాలన్న నేను ఇస్తాను. నేను చాలా క్రమశిక్షణతో విధులు నిర్వహించా. నేనేం తప్పించుకుపోలేదు. ఎక్కడికీ పారిపోయే పరిస్థితి కూడా లేదు. పూర్తిగా కోలుకున్నాక మీ ముందు హాజరవుతా. అప్పుడే మీరు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాను. గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారుకులకు ఇదే విషయాన్ని వాట్సాప్ ద్వారా చెప్పాను. నా దృష్టికి వచ్చిన ఈ సమాచారాన్ని విచారణ అధికారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను.' అంటూ లేఖలో పేర్కొన్నారు.

# అడ్డంగా దొరికిపోయిన కేటీఆర్

హైదరాబాద్, సొంతిల్లు చక్కబెట్టుకోకుండా.. పక్కవారి విషయాల్లో తల దూర్చి అడ్డంగా బుక్కైపోవడమేంటే ఇదేనేమో. అచ్చం ఈ సామెత బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు అతికినట్టు సరిపోతుంది. తన పార్టీ విషయాల గురించి మీడియా నుంచి తప్పించుకోబోయి.. బీజేపీ నేతలకు అడ్డంగా దొరికిపోయారాయన. మూడురోజుల ముందు ఢిల్లీ వెళ్లారు బీఆర్ఎస్ నేత కేటీఆర్. ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆయన మీడియాకు సమాచారం ఇస్తారు. ఈసారి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.. సడన్‌గా ప్రెస్‌మీట్ పెట్టారు. ఢిల్లీకి ఎందుకు వచ్చానో చెప్పకుండా, మీడియా అడిగే ప్రశ్నలకు తప్పించుకునేందుకు ఏపీ వ్యవహారాలను తెరపైకి తెచ్చారాయన. తాను సెల్ఫ్‌గోల్ వేసుకునే క్రమంలో ఏపీ గురించి నాలుగు మాటలు మాట్లాడారు. ఏపీలో వైసీపీ ఓటమి తనకు ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. అంటే జగన్ పాలనను ఆయన పూర్తిగా సమర్థించినట్టే. పథకాల పేరిట ప్రజల ఖాతాలో నిధులు వేయడం మంచిదా? ప్రశ్నించే గొంతుకులను నోరు ఎత్తకుండా డిక్టేటర్ తరహా పాలనను ఆయన సమర్థిస్తున్నారా? 40 శాతం ఓట్లు వచ్చిన జగన్ హీరో అయితే, అధికారంలోకి వచ్చిన టీడీపీ మాటేంటి? అన్నది ఏపీలోని రాజకీయ నేతల వెర్షన్. పనిలోపనిగా ధర్మవరం వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఓడిపోవడంపై నోరువిప్పారు కేటీఆర్. నా మిత్రుడు రోజూ ప్రజల మధ్య ఉండేవారని ఆయనా ఓడిపోయారని, అక్కడ బీజేపీ గెలవడాన్ని ఇన్‌డైరెక్ట్‌గా ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సత్యకుమార్‌కు సొంత బలంలేదన్నది ఆయన మాట. ఆయన



గెలవడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారా? తెలంగాణ బీఆర్ఎస్ పాలన మాదిరిగానే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో భూములు కూడబెట్టుకున్నా రన్నది ఏపీ మంత్రి సత్యకుమార్ వెర్షన్. కేతిరెడ్డికి తెల్లవారితే కబ్జా-కలెక్షన్-కరప్షన్-కమిషన్లు మాత్రమే గుర్తుకు వస్తాయని సెటైరికల్‌గా రియాక్టయ్యారు. నాలుగేళ్ల కిందట మీ అవినీతిని ప్రశ్నించినందుకు నా ట్విట్టర్‌ను బ్లాక్ చేసింది మీరు కాదా? అంటూ కేటీఆర్‌పై హాట్ కామెంట్స్ చేశారు. డిక్టేటర్ పాలననే ఇరు రాష్ట్రాల్లో ఓడించారని, మీరంతా ఒకేజాతి పక్షులను అందుకే సర్టిఫికెట్లు, ఓదారుస్తాన్నారని మంత్రి మాట. మరో వెర్షన్ ఏంటంటే.. కేతిరెడ్డితో కేటీఆర్‌కు వ్యాపార లావాదేవీలు ఉన్నాయనే వార్తలు సోషల్‌మీడియా లో జోరందుకున్నాయి.

# నిధుల కోసం భూములు తాకట్టా...

### అలా చేస్తే పరిశ్రమలు ఎలా వస్తాయి.?

### మన యువతకు ఉద్యోగాలు ఎలా

హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక రంగాన్ని సరిగ్గా నడపడం చేతకాని రేవంత్ సరార్, ఇప్పుడు నిధుల సమీకరణ కోసం ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన రూ.20 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు, దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి రూ.100 కోట్ల కమిషన్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టు మీడియాలో వస్తున్న కథనాలను కోట్ చేస్తూ ఆయన బుధవారం ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాక, ఉద్యోగాలు రాక, మన బిడ్డలకు కొలువులు రాకుండా పోయే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని, అలాంటిచోట 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తనఖా పెట్టడం అనాలోచిత చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో ఏడు నెలలుగా పారిశ్రామికరంగం స్తబ్దుగా మారిందని, కొత్తగా పెట్టుబడులు రావడం లేదని, ఉన్న కంపెనీలు కూడా ప్రోత్సాహం లేక పక్కచూపులు చూస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన భూములను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెడితే కంపెనీలు ఎలా వస్తాయని, కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎట్లా వస్తాయని ప్రశ్నించారు.

**చిట్టెలుకలు, బల్లి పడిన టిఫిన్లు.**

పురుగుల అన్నం. నీళ్ల చారు. బల్లిపడిన టిఫిన్లు. చిట్టెలుకలు తిరిగే చట్నీలు' అని రాష్ట్రంలో హాస్టళ్ల దుస్థితిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ పాలనలో హాస్టళ్లు దయనీయంగా మారాయని ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తంచేశారు. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలంటే మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చి పెద్ద మార్పే తెచ్చారు' అని ఎద్దేవా చేశారు.

మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషితాహారం తిన్న విద్యార్థి విషాదాంతం, నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థుల బెంబేలు' అని సర్కారు హాస్టళ్ల తీరుపై విమర్శలు గుప్పించారు. విషాహారం పెడితే విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు? తల్లిదండ్రులకు భరోసా ఏది? అని ప్రశ్నించారు. హాస్టళ్లల్లో కలుషితాహారం వల్ల పిల్లలు దవాఖానల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు అస్తవ్యస్త విధానాలే ఇందుకు కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరచి భావి పౌరుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని సూచించారు.

# ఓయూ విద్యార్థులపై పోలీసుల యాక్షన్

### అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం

సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నిరుద్యోగులపై జరుగుతున్న దాడికి నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమొరండం సమర్పించి నిరసన తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెరుగు మహేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు నిమ్మ రజనీకాంత్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు పేర్క బాబు, సీనియర్ నాయకులు సామల్ల సాయి ప్రేమ్, మరియు గ్యాదరి సందీప్, సామల్లా గణేశ్, నాగరాజు లు కలసి మాట్లాడుతూ. యూనివర్సిటీ లోకి వందల మంది పోలీస్ లు చొరబడి, ఒక్కో విద్యార్థి పైన రెండు డజన్ల మంది పోలీస్ లు మీద పడి కక్షకట్టినట్లు చితకబాదడం ఏందనీ ప్రశ్నిస్తూ, వాళ్ళేమైనా తీవ్రవాదులా? లేక ఉగ్రవాదులా? లేక వాళ్ళేమైనా రాజద్రోహం చేశారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసలు యూనివర్సిటీ లోకి పోలీసులకు చొరబడే అధికారం ఎవరు ఇచ్చారు? ఇది చట్ట విరుద్ధం కాదా? పోలీస్ ల నీడలో విద్యార్థులు చదువుకోవాలా? అని నిలదీశారు, ఉద్యోగాలు ఇవ్వమని అడిగినందుకు చితకబాదుతారా? అదే విద్యార్థులు తిరగబడితే మీరు, మీ పోలీస్లు తట్టుకోలేరనీ హెచ్చరించారు, పవర్ ను చూసుకొని మేము పవర్ ఫుల్ అనుకుంటున్నారు. కానీ ఆ పవర్ ఇచ్చింది ఆ యువతనే. పవర్ ఫుల్ గా చేసిన వాళ్ళే నిన్ను పవర్ లెస్ గా కూడా చేయగలరు. గుర్తుపెట్టుకోండి హితువు పలికారు.

ఇకనైనా నిరుద్యోగుల పైన జరుగుతున్నటువంటి అణిచివేత ధోరణి మార్చుకోవాలి లేదంటే నిరుద్యోగులు గేరిల్లా ఉద్యమంల నిన్ను నీ కార్యాలయం ముట్టడించి రాజకీయ సమాధి చేస్తాం అని హెచ్చరిస్తున్నాం.

# ప్రేమ, పెళ్లంటూ టార్చర్... అమ్మాయి సూసైడ్

నల్గొండ, దేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా సరే ఆగంతకుల ఆగడాలకు అద్దు అదుపులేకుండా పోతోంది. ఇక తెలంగాణలోనూ రాష్ట్రప్రభుత్వం షీటీమ్స్, నిర్భయ లాంటి చట్టాలు ఎన్ని తెచ్చినా, నిందితులకు ఎన్ని శిక్షలు వేసిన ప్రేమోన్మాదులు రెచ్చిపోతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఒకే వీధిలో ఉండే ఇద్దరు యువకులు ఎదురుగా ఉండే యువతిని అదే పనిగా టార్చర్ పెట్టడం స్టార్ట్ చేశారు. అంతేకాదు పెళ్లి చేసుకోవాలని ఒకరు, లవ్ చేయాలని మరొకరు అదేపనిగా ఆ యువతిని వేధింపులకు గురిచేశారు. లేదంటే వాట్సాఫ్, ఇన్‌స్టాలో నీ ఫొటోలను మార్ఫింగ్ చేసి పెడుతామని బెదిరించారు. దీంతో ఆ యువకుల టార్చర్ భరించలేక ఆ యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనా నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చింతలగూడెం గ్రామంలో జరిగింది. ఇదే గ్రామానికి చెందిన కొత్త రామలింగం రజిత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కల్యాణి పాలిటెక్నిక్ కంప్లీట్ చేసి హైదరాబాద్ ప్రైవేట్ ఉద్యోగం చేసింది. కొంతకాలంగా ఆమె ఇంటి వద్దే ఉంటోంది. ఇదే గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధులు స్థానికంగా ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. ఒకే ఊరు కావడంతో ఇద్దరు కూడా కల్యాణిని ఫోన్ నెంబర్‌ను తెలుసుకొని ఆమెకు ఫోన్లు తరుచుగా చేయడం స్టార్ట్ చేశారు. అంతేకాదు ఇద్దరిది ఒకే ఊరు కావడంతో తమ పరిచయాన్ని ఆసరాగా చేసుకొని తనను ప్రేమించాలని శివ, తనను మ్యారేజ్ చేసుకోవాలని మధులు పదే పదే విసిగించడం స్టార్ట్ చేశారు. వీరిద్దరి టార్చర్ భరించలేని కల్యాణి వారిద్ధరిని రిజెక్ట్ చేసింది. వారి నెంబర్లు బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. దీంతో శివ, మధు ఇద్దరు కలిసి వారిద్దరి వాట్సాప్‌లో ఆమె డీపీగా పెట్టుకున్న ఫొటోలను తీసుకొని వాటిని తమ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్టేటస్‌గా పెట్టుకుంటామని బెదిరించారు. తాము చెప్పింది వినకపోతే బాగుండదని హెచ్చరించారు. పదే పదే వారిద్దరి టార్చర్ భరించలేక కల్యాణి ఇంట్లో ఎవరు లేని టైమ్‌లో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో వెంటనే గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

అనంతరం గ్రామస్థులు, కుటుంబసభ్యులు హుటాహుటినా మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నల్లగొండలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కళ్యాణి మృతి చెందింది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతురాలి మరణ వాంగ్మూలం జడ్జికి ఇచ్చింది. దీంతో తన మరణానికి కారకులయ్యారని పేర్కొంది. దీంతో మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు పరారీలో ఉండటంతో గ్రామస్థులు సైతం నిందితలను త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

# నీట్ కౌన్సిలింగ్ ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నీట్ యూజీ కౌన్సిలింగ్ జులై మూడో వారంలో నిర్వహిస్తామని, తిరిగి పరీక్షను నిర్వహించలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్‌లో అక్రమాలు, అవకతకలు జరిగినట్టు దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన మర్నాడే కేంద్రం తన నిర్ణయం వెల్లడించడం గమనార్హం. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ అయిన విషయం వాస్తవమేనని, పరీక్ష సమగ్రతను దెబ్బతీశారని నిర్ధారణ అయినా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా తిరిగి తాము పరీక్ష నిర్వహణకు ఆదేశిస్తామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఫలితాల సమగ్ర విశ్లేషణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగలేదని లేదా స్థానిక అభ్యర్థులు లబ్ధిపొందినట్లు ఆధారాలు లేవని కోర్టుకు సమర్పించిన అఫిడ్‌విట్‌లో కేంద్రం పేర్కొంది. మళ్లీ పరీక్ష నిర్వహించే ఉద్దేశం లేదని కూడా తన వైఖరిని పునరుద్ఘాటించింది. నిరాధారమైన అనుమానాల ఆధారంగా పరీక్షను రద్దుచేస్తే మే 5న పరీక్షకు హాజరైన దాదాపు 24 లక్షల మంది విద్యార్థులపై భారం పడుతుందని అభిప్రాయపడింది. నీట్-యూజీ కౌన్సెలింగ్ ప్రక్రియను జూలై మూడో వారం నుంచి నాలుగు దశల్లో ప్రారంభించాలని భావిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఏ అభ్యర్థి అయినా అవకతవకలకు పాల్పడినట్లు తేలితే, వారి ప్రవేశాన్ని రద్దుచేస్తామని వివరించింది. అవకతవకలు, పేపర్ లీకేజీని దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని కొందరు పిటిషనర్లు డిమాండ్ చేయగా, మరికొందరు పరీక్షను రద్దుచేయవద్దని పిటిషన్ వేశారు. నీటీ యూజీ డేటాపై ఐఐటీ మద్రాస్ నిపుణులు సాంకేతిక విశ్లేషణను నిర్వహించారని, సామూహిక మాల్‌ప్రాక్టీస్ లేదా పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ప్రయోజనం చేకూర్చే సూచనలు కనిపించలేదని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. విద్యార్థులు పొందిన మార్కులలో ప్రత్యేకంగా 550 నుంచి 720 వరకు పెరుగుదల ఉందని డేటా వెల్లడించింది. ఈ పెరుగుదలకు సిలబస్‌లో 25% తగ్గింపు కారణమని కేంద్రం వెల్లడించింది. ఎక్కువ స్కోర్‌లు చేసినవారు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే అవకాశం చాలా తక్కువ ఉందనే సూచనలు ఉన్నాయని వివరించింది. నీట్‌లో అక్రమాలు జరిగాయా? లేదా? అనేది సాంకేతికత విశ్లేషణ ద్వారా తేల్చాలని ఐఐటీ మద్రాస్‌కు కోరినట్టు కేంద్రం తెలిపింది. కాగా, గతంలో సమర్పించిన అఫిడ్‌విట్‌లోనూ ఇదే అంశాలను కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, ఈ అంశంపై సీబీఐ విచారణ కూడా కొనసాగుతున్నట్టు అఫిడ్‌విట్‌లో తెలియజేసింది. మరోవైపు, లీక్ అయిన పేపర్ ఎంతమందికి చేరింది? ఎలా చేరింది? లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎందరి ఫలితాలను విత్ హోల్డ్‌లో ఉంచారు? వీటికీ సమాధానాలు కావాలని.. వీటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ఐఏఎస్ అంటూ మోసం..

### 2 కోట్ల వరకట్నం

హైదరాబాద్, ఈ మధ్యకాలంలో మోసం చేసి వివాహాలు చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఖిలాడి లేడీలు ఈ తరహా వివాహాలను చేసుకుంటున్న వ్యవహారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేస్తున్న అబ్బాయిల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహిస్తున్నామని చెప్పి భారీ మొత్తంలో కట్న కానుకలు తీసుకుని మోసం చేస్తున్న కేసులు అనేకం వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఇటువంటి కేసు మరొకటి వెలుగు చూసింది. తానో ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ యువతిని బురిడీ కొట్టించి వివాహం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు.. ఆమె వద్ద నుంచి రెండు కోట్ల రూపాయలు వసూలు చేయడంతోపాటు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మేడ్చల్ జిల్లా జీడిమెట్లలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాజలింగాలకు చెందిన నల్లమోతు సందీప్ కుమార్ (38) కర్ణాటక ఐఏఎస్ కేడర్ లో ఎంపికైనట్లు 2016లో ఊరంతా గొప్పగా చెప్పుకున్నాడు. తానో ఐఏఎస్ ఆఫీసర్ ను అంటూ ఓ మాట్రిమోనీలో వివరాలు కూడా నమోదు చేశాడు. ఈ వివరాలను చూసిన బెల్జియంలో ఉద్యోగం చేస్తున్న ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన అరిమిల్లి శ్రావణి (34) కుటుంబీకులు అతడిని సంప్రదించారు. తమ కుమార్తె గురించి చెప్పడంతో పాటు వివాహాన్ని కుదుర్చుకున్నారు. వివాహ సమయంలో రూ.50 లక్షల రూపాయల కట్నంతోపాటు ఇతర లాంఛనాలు ఇచ్చి 2018లో ఘనంగా వివాహం జరిపించారు. ఆ తర్వాత కాలంలో అతని వ్యవహారం మెల్లగా బయటపడుతూ వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ అని చెప్పిన ఆయన విధులకు వెళ్ళకపోవడంతోపాటు చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తూ శ్రావణ్ కి అనుమానాన్ని కలిగించాడు. తాను ఐఏఎస్ ఆఫీసర్ ను కాదన్న విషయం ఇంట్లో తెలిస్తే ఇబ్బందులు వస్తాయని భావించిన సందీప్ కుమార్ మరో కట్టు కథను అల్లాడు. తనకు ఐఏఎస్ అధికారిగా పని చేయడం ఇష్టం లేదని రేడియాలజిస్ట్ గా ఉద్యోగం చేస్తానని భార్యకు చెప్పి నిత్యం విధులకు వెళ్లి వస్తున్నట్లు నమ్మించాడు. ప్రస్తుతం మల్లంపేట గ్రీన్ వ్యాలీ రోడ్డులో నివాసం ఉ ంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. విధులకు మాత్రమే వెళుతున్న సందీప్ కుమార్ రూపాయి కూడా ఇంటికి ఇవ్వకపోవడంతో భార్య సంపాదనపై ప్రశ్నించింది. సంపాదనంతా ఏదని నిలదీసింది. దీనికి మరో కట్టు కథను అల్లిన సందీప్ కుమార్ వైద్యం ద్వారా తాను రూ.40 కోట్లు ఆర్జించానని, ఆదాయ పన్ను చెల్లించకపోవడంతో అధికారులు బ్యాంకు ఖాతాను సీజ్ చేశారని చెప్పాడు. అవి రావాలంటే రెండు కోట్ల చెల్లించాలి అని చెప్పడంతో భార్య మిత్రుల ద్వారా రెండు కోట్ల రూపాయలను సమకూర్చింది. భర్త సంపాదించిన 40 కోట్ల రూపాయలు మొత్తం వస్తుందన్న ఉద్దేశంతో తెలిసిన వారి దగ్గర నుంచి రెండు కోట్ల రూపాయలు మొత్తాన్ని సమకూర్చి భర్తకు అందించింది.

అయితే, సందీప్ కుమార్ భారీ సమకూర్చిన రెండు కోట్ల రూపాయలను తన తండ్రి విజయకుమార్ (70), అమెరికాలో ఉంటున్న సోదరి మోతికూరి లక్ష్మి సాహితి (35) ఖాతాలకు బదిలీ చేశాడు. వివాహ సమయంలో ఇచ్చిన ఆభరణాలను సందీప్ కుమార్ తల్లి మాలతి (59) బ్యాంకులో తనఖా పెట్టి డబ్బు తీసుకుంది. రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన తర్వాత కూడా భర్త తన సంపాదించిన డబ్బులు తీసుకురాకపోవడంతోపాటు రకరకాల కథలు చెబుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. అతడు గురించి వాకబు చేయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భర్త ఐఏఎస్ ధ్రువపత్రంతోపాటు రేడియాలజిస్ట్ సర్టిఫికెట్ నకిలీవని శ్రావణి గుర్తించింది. ఇంత జరిగిన తర్వాత కూడా సందీప్ కుమార్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధిస్తుండడంతో ఆమె బాచుపల్లి పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడితోపాటు అతడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. మరో నిందితురాలు లక్ష్మీ సాహితీ పరారీలో ఉ న్నట్లు సిఐ జే ఉపేందర్ వెల్లడించారు..

# బోగస్ ల ఏరివేతకు ఎల్ పిజి కస్టమర్ల ఆధార్ ఈకెవైసి

న్యూఢిల్లీ: ఎల్ పిజి కస్టమర్లలో బోగస్ వినియోగదారుల ఏరివేతకు ఆధార్ ఆధారిత ఈకెవైసి నిర్వహిస్తున్నామని ఆయిల్ మినిస్టర్ హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. చాలా మంది బోగస్ వినియోగదారులు తమ పేరిట వంట గ్యాస్ ను బుక్ చేసుకున్నా అది కమర్షియల్ దుకాణాలకు మళ్లించడం జరుగుతోందని వివరించారు. ఇంటికి వాడే ఎల్ పిజి 14.2 కిలోల సిలిండర్ ధర రూ. 803(కేజికి రూ. 56.5 చొప్పున) కాగా, హోటళ్లు, రెస్టారెంట్ లు వాడే 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1646(కిలోకి రూ. 86.3 చొప్పున) గా ఉంది. ఇప్పుడు బోగస్ వినియోగదారులకు ఆధార్ అనుసంధానిత ఈకెవైసి తప్పనిసరి అని మంత్రి హర్దీప్ సింగ్ పూరి 'ఎక్స్' పోస్ట్ లో పెట్టారు. ఇక ఎనిమిది నెలలో ఈ ప్రక్రియ జరిగిపోతుంది. చమురు మంత్రిత్వ శాఖ పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ విభాగం ప్రకారం ఇండియాలో 32.64 కోట్ల ఎల్ పిజి వినియోగదారులు క్రియాశీలంగా ఉన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**